# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

విజయవాడ | సంపుటి:13 | సంచిక:228 | శనివారం | జనవరి 18 , 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana






**విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ. 11,440 కోట్లు**

2

# పురపాలక శాఖ నా మజాకనా అవినీతి కంపుకొడుతోంది...





-బెజవాడ కార్పొరేషన్ తీరే వేరు..
-ఆ గంధం అందరికి సున్నం పూస్తే...
ఈ గంధం అందరికి ప్రసాదం లా ప్లాన్ పంచుతుంటే...
-మురళీ గౌడ్ కు ముచ్చటగా ముడుపులిస్తే సరిపోతుందని అంటుంటే....
-పైసలిచ్చుకో పక్కా గా ప్లాన్ లేకున్నా పెద్ద నిర్మాణం చేపట్టుకోవచ్చట..
-పేరుకే కూటమి ప్రభుత్వం... అంతా వైసీపీ కార్పొరేటర్ల దే హవా
-కొత్త సీసాలో పాత సారాల ఈ ప్రభుత్వ తీరు ఉందా...
-అంతా ఆయన చెప్పిందే సత్యమట
-ఆయనకు అసత్యమనిపిస్తే ఆ అంతస్తు కూలి పోవాల్సిందేనట ...
-ఈ సత్యం లో సత్యమెంతుందో మరి...
-అందుకే ఐ ఏ ఎస్ లు కూడా అయ్యా మీదే సత్యం అంటున్నారట..అనాలట...
-అలా కాదంటే ఆ నిర్మాణాలు అట్లే ఆగిపోవాల్సిందేనట...
-ఈ సత్యాన్వేషికి ఈ అక్రమాలు సక్రమం ఎలా అయ్యాయోమరి...
-దర్గా భూముల్లో దోపిడీ జరుగుతుందని ప్రచారం ఉన్నా...
-పురపాలకకు పట్టదా ఈ అన్యాయం...
-పైసలకోసమే పట్టణ ప్రణాళిక ఉందా అంటుంటే...
-భవానిపురం చిత్రాలు చూడతరం కావా...
-పలుకుబడి ఉన్నోడిదే ఏలుబడి అవుతుందా...
-కమిషనర్ ధ్యానచంద్రను కూడా వీరి దరిచేర్చుకున్నారని అంటుంటే...
-అందుకే ఆయన ధ్యాస ఎక్కడికో వెళ్లిందట..
-ఇక దారిద్ర్యాన్ని దారికి తెచ్చే వారు లేరట..







(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

"నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గితోటి కడుగు ఈ సమాజ జీవశ్చవాన్నిమారదు లోకం మారదు కాలందేవుడు దిగిరానీ ఎవ్వరు ఏమైపోనీ మారదు లోకం మారదు కాలంగాలివాటు గమనానికి కాలిబాట దేనికిగొర్రెదాటు మందకి నీ జ్ఞానబోధ దేనికిఏ చరిత్ర నేర్చుకుంది పచ్చని పాఠంఏ క్షణాన మార్చుకుంది చిచ్చుల మార్గంరామబాణమార్పిందా రావణ కాష్టంకృష్ణ గీత ఆపిందా నిత్య కురుక్షేత్రంపాత రాతి గుహలు పాల రాతి గృహాలైనాఅడవి నీతి మారిందా ఎన్ని యుగాలైనావేట అదే వేటు అదే నాటి కథే అంతానట్టడవులు నడివీధికి నడిచొస్తే వింతాబలవంతులె బ్రతకాలని సూక్తి మరవకుండశతాబ్దాలు చదవలేద ఈ అరణ్య కాండనిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గితోటి కడుగు ఈ సమాజ జీవశ్చవాన్నిమారదు లోకం మారదు కాలందేవుడు దిగిరానీ ఎవ్వరు ఏమైపోనీమారదు లోకం మారదు కాలం" సిరివెన్నెలసీతారామ శాస్త్రి ఎందుకు అలా ఆనాడు రాసాడో ఈ గీతాన్ని ఇప్పిడిప్పుడే అర్ధమవుతుందని చెప్పాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు అండగా దండుగా నిలువాల్సిన అధికార యంత్రాంగం అవినీతి లో కూరుకు పోయి అన్యాయానికి ఆజ్యం పోస్తూ అప్పనంగా దోచుకునే విదంగా తయారు కావడం ఈ ప్రజానీకం చేసుకున్న దౌర్భాగ్యం. ప్రజాసేవ పేరుతో ప్రజలకు సేవ చేస్తామంటూ వస్తున్న నవీన రాజకీయ నాయకుల లో నరనరాన లంచగొండి తనం ఉందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలా ఎందుకు అనవలసి వస్తుందంటే స్వతంత్ర్యభారతా వనిలో ఏదయినా అది లంచమైన కంచమైన సరే స్వేచ్ఛగా చేసుకునే వెసులుబాటు కల్పించారు మన పెద్దలు. కారణం కులం మతం వర్గం ఇలా కారణాలు అనేకం ఉన్నాయి.ఇవన్నీ కూడా వారి వ్యక్తిగత ప్రయోజనం కోసమే ప్రజల ప్రయోజనం ఆశించి కాదు.ఇలానే బెజవాడ కార్పొరేషన్ పరిధిలోని భవనిపురం అక్రమ కట్టడాల వెనుక అనేక చిత్ర విచిత్రాలు దాగి ఉన్నాయి.

మిగతా 2లో








## పెట్టుబడులకు భారత్ స్వర్గధామం: ప్రధాని మోదీ

2

# ఈ విద్యాసంవత్సరం నుంచే తల్లికి వందనం

తక్షణమే పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణం
ఎన్టీఆర్ రైతు భోరోసాకు గ్రీన్ సిగ్నల్
సచివాలయం ఉద్యోగుల రేషనలైజేషన్
ఉచిత బస్సు ప్రయాణ పథకంపై చర్చ
మరో 62 అన్నా క్యాంటీన్ల ఏర్పాటు
ఇన్వెస్టర్లకు నామ మాత్ర ధరకు భూ కేటాయింపులు
బనకచర్ల ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చ
రైతులకు పెట్టుబడి సాయం
ఏపీ కేబినెట్‌లో పలు కీలక పథకాలకు ఆమోదం



వచ్చే ఆర్థిక సంవత్సరంలో పలు పథకాలకు శ్రీకారం.. ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

# అంతా మాయ.. రేషన్ మాయ..

(మత్తే బాబి,ప్రజాభూమి స్పెషల్ కరస్పాండెంట్ ,ఏలూరు)

2





-చింతలపూడిలో సిండికేట్
-లింగపాలెం మండలంలో జోరుగా పీడీఎస్ బియ్యం దందా
పట్టించుకోని సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు
-చేతులెత్తేసిన ధర్మాజీగూడెం పోలీస్
-ఆ నలుగురు సిండికేటుగాల్లదే అంతా..
-అన్నమో రామచంద్ర అన్నా అధికారులకు కానరాలే..
-దండుకుంటున్నా దయలేని దత్తు
-పేదల బియ్యం తో సంబరాల రాంబాబు సయ్యటా..
-ధనమే ముఖ్యమంటున్న ధనాధన్ తంబీ
-ఏలూరు చింతలపూడిలో యథేచ్ఛగా రేషన్ బియ్యం దందా
-ఎన్ని కథనాలు రాసినా ఏమవుతుందంటున్న ఏలూరు రేషన్ మాఫియా..
-ఏసీలో హాయిగా సేద తీరుతున్న ఏలూరు యంత్రాంగం..
-ఏమి ఎరగనట్టు ఉన్న ఎన్ఫోర్స్మెంట్ ...
-ఎన్ని మామూళ్లు వస్తాయని అంచనాలో విజిలెన్స్ ఉందా...
-ఏమీ చేయలేని స్థితిలో కూటమి ప్రభుత్వం...
-ఇంకెన్ని రోజులో ఈ విచ్చలవిడి తనం..

ప్రజాభూమి

## సముద్ర స్నానానికి వెళ్లి యువకుడు గల్లంతు

ప్రజాభూమి పలాస:

పలాస నియోజకవర్గం వజ్ర కొత్తూరు మండలానికి చెందిన జంగం తరుణ్ (16)శుక్రవారం సముద్ర స్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు బయటకు రాకపోవ దంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు దీనితో గ్రామంలో విషాదఛా యలు అలముకున్నాయి పండగ సెలవులు కు వచ్చి సరదాగా గడుపుతున్న సమయంలో ఎలా జరగడం చాలా బాధాకరమని స్థానికులు అన్నారు<.

ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది వజ్రపు కొత్తూరు పోలీస్ బృందం అతని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతు న్నారు



# అంతా మాయ...రేషన్ మాయ...

(మత్తే బాబి,ప్రజాభూమి స్పెషల్ కరస్పాండెంట్ ,ఏలూరు)

ఏదేశమేగిన ఎందుకకాలిడిన పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్న చందాన ఏ ఊరు చూసిన ఏ ప్రాంతంలో చూసినా యథేచ్ఛగా ఎన్ని దారులు ఉన్నాయో అన్ని దారుల్లో అక్రమ రేషన్ హాయిగా తరలిపోతుంటే అన్నామో రామచంద్ర అంటూ ఆకలి కోసం అలమటిస్తుంటే దయలేని దత్తుడు దోచుకుంటుంటే సంబరాలు రాంబాబు సంచులు నింపుకుంటుంటే ధనాధన్ గా లాగిచ్చేయ్ తంబీ అంటూ తోడుగా నిలుస్తుంటే పూరి గుడిసెల్లో ఉన్న పేదలు పెద్దగా అరవలేక ఉంటే ఏసీ గదుల్లో ఉన్న యంత్రాంగం ఏం చక్కా ఎంగిలి మెతుకులకోసం వెంపార్లాడుతుంటే ఏమిరా ఈ కూటమి ప్రభుత్వంలో ఇన్ని కుట్రలు జరుగుతున్నాయని ఏక రువు పెడుతోంది ఎర్రి సమాజం కట్టడి చేయాల్సిన అధికారులు నోట్ల కట్టలకు లోబడిపోయి విచారణ చేయాల్సిన విజిలెన్స్ మాఫీయా విసిరే మామూళ్ల మత్తులో ఉన్నట్లు వినికిడి వస్తుంటే మారుమూల గ్రామంలో ఏమి జరుగుతుందో తెలియ పరచాల్సిన రెవెన్యూశాఖ వారి సొంత రెవెన్యూ ఎలా పెంచుకోవాలో సరిచేసుకుంటుంటే చిన్న అలజడి జరిగినా అక్కడి వెళ్లి అశాంతం గమనించి గట్టి బందోబస్తుగా ఉండాల్సిన ఖాకీలు కూడా కామ్ గా వారితో కలిసిపోయి అక్రమ రవాణాకు బందోబస్తుగా ఉన్నారనే బహిరంగ విమర్శలు వినిపిస్తుంటే విస్తుపోతుంది ఈ విశాల ప్రపంచం.ఇన్ని రకాల విచ్చలవిడి తనం ఎక్కడో చూస్తే...లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి,ఆ నలుగురు సిండికేటు గాళ్లుగా ఏర్పడి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. వాటిని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు.జిల్లాలోని చింతలపూడి నియోజకవర్గ పరిధిలో లింగపాలెం మండలం అడ్డాగా చేసుకుని అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిలువ చేస్తూ ఆపై వాటిని చాట్రాయి మీదగా విస్సన్నపేట తరలించి అక్కడ నుండి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తూ కోట్లు గడిస్తున్నారు గ్రామాల్లో కిలో రూ.10 కొనుగోలు చేసి,అధిక ధరకు అమ్ముతున్న వ్యాపారులెవరో తెలిసి చోద్యం చూస్తున్నారు సంబంధిత అధికారులు.చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలంలో ధర్మాజీగూడెం, కలరాయన గూడెం, నరసన్నపాలెం,బొల్లెరేగూడెం రంగా పురం, భోగోలు, సింగగూడెం, కొత్తపల్లి,పాత్స్య నగరం,వంటి గ్రామాల్లో రేషన్ బియ్యం దందా యథేచ్ఛగా కొనసాగుతోంది.లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి సిండికేట్ గా ఏర్పడి కొందరు వ్యాపారులు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. మరి కొందరు కార్డుదారుల నుంచి,రేషన్ డీలర్ల నుంచి నేరుగా తక్కువ ధరలకు బియ్యం కొనుగోలు చేస్తున్నారు.పీడీఎస్ బియ్యంను అధిక ధరకు ఇతర రాష్ట్రాలకు అక్రమంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఊరి చివర ఉన్న ఇల్లు,అడవులను అడ్డాలుగా చేసుకుని పీడీఎస్ బియ్యం దందా కొనసాగిస్తున్నారు. రేషన్ అక్రమ రవాణాదారులు సిండికేటుగా ఏర్పడి పేదల బియ్యాన్ని ద్విచక్రవాహనాలు,ఆటోలు, టాటాఏసీ, ఇంట్రా, బడా దోస్త్ వాహనాలల్లో బియ్యం బస్తాలను తీసుకువచ్చి పాత రైస్‌మిల్లులు,రోడ్డు సౌకర్యం ఉండి ఊరు చివరన ఉన్న ఇళ్లలో,అడవి ప్రాంగణాల్లో అడ్డాలుగా ఏర్పాటు చేసుకుని, డంప్ చేసి మొత్తంగా రాత్రి సమయాలల్లో టర్బో లారీల్లో,ఐషర్ వ్యానుల్లో ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు సమాచారం.లింగపాలెం మండలం వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో కొందరు సిండికేటుగా ఏర్పడి రేషన్ బియ్యాన్ని రూ.9 నుంచి రూ. 10కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు రూ. 26నుంచి రూ. 29లకు అధిక ధరలకు అక్రమంగా తరలిస్తుట్లు ,బ్లాక్ మార్కెట్ వ్యాపారులకు కొందరు రేషన్ డీలర్ల మద్దతు ఉండడం వల్లనే భారీ స్థాయిలో పీడీఎస్ బియ్యం ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇంత జరుగుతున్న పీడీఎస్ అక్రమ దందాపై సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి ,ఈ అక్రమ రవాణా వ్యాపారం నిలువరించేందుకు అధికారులు చేపడుతున్న చర్యలు శూన్యమే.సమాచారం ఉన్నా కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు అర్ధమవుతుంది,అందువల్లనే అక్రమ దందా ఆగడాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నట్లు సమాచారం.ఇకనైనా ఈ అక్రమ దందాకు, అక్రమ వ్యాపారంకు అధికారులు వంత పాడకుండా వీటిని నిలువరించి ప్రభుత్వ ఆశయానికి గండి కొట్టకుండా చేయాలని పలువురు కోరుతున్నారు

ఇంకా ఉంది.....

# అవినీతి కంపుకొడుతోంది...

మొదటిపేజీ తరువాయి

అక్కడ నిర్మాణం చేపట్టేది అంతా సామాన్యులు కాదు అసమాన్యులు లే.వారికి అండ దండ అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఉంటారు.అవినీతి అక్రమం అంటే అలా అన్నొడి కులం ప్రాంతం వర్గం అన్ని కలిపి అంట గట్టి అసత్య ప్రచారం చేస్తారు.ఇది ఇక్కడి భావ దారిద్ర్యం. ఇక్కడ ఉన్న రాజకీయ నాయకులు నీతే వేరు.నగర అభివృద్ధి లో భాగంగా నిర్మానాలు జరిగితేనే బాగుంటాయి.కానీ ఆ నిర్మాణం లోపభూయిష్టంగా ఉంటేనే అది అందరికి ఆమోదయోగ్యం కాదు. భవాని పురం లోని 43,45,41,40, డివిజన్ల లో జరుగుతున్న గతంలో జరిగిన నిర్మాణాలు అభివృద్ధి కి ఉపయోగ పడతాయని అనుకుంటే ఇక్కడ ఎవరి అభివృద్ధి నిర్మాణ దారుడు ఆ అక్రమ నిర్మాణానికి అండగా ఉండే అక్కడి స్థానిక నాయకుడు ఆ నిర్మాణం కు అనుమతులు ఇచ్చే కొంతమంది అధికారులు మాత్రమే. ఇలాంటి అభివృద్ధి కి అధికార వ్యవస్థ ఎందుకు స్థానిక కార్పొరేటర్ ఎందుకు ప్రజా ప్రతినిధులు ఎందుకు అన్న ఆలోచన కూడా వస్తుంది. బహుళ ప్రయోజనాలు ఆలోచించి ఈ వ్యవస్థ లు ఉన్నాయంటే అనుమతులు కేవలం బక్కచిక్కిన వాడికి మాత్రమే. బలిసినోడు ఎన్ని బవంతు లైన బలంగా నిర్మించుకోవచ్చు అన్న దారుణ పరిస్థితి ఉండటం అధికారులు దాష్టీకానికి పరాకాష్ట గా చెప్పక తప్పదు. గతంలో ఇక్కడ జీతం కూడా లేకుండా పనిచేసిన అధికారి అతను ఎలాంటి స్వప్రయోజనం లేకుండా కేవలం భార్గవ,సత్యం ఓ మల్లెపూల రాజా ఓనీతి గల సచ్చిపోయిన పత్రికకు సంపాదకుడిగా ఉంటూ సంపాదకుడంటే ఎలా సంపాదించు కోవాలో ఎలా ఆ సంపాదన అక్రమ మైతే దాని సక్రమమని చెప్పుకోవడానికి ఎన్ని సన్నాసి పనులు చేయాలో అలాంటి వారికోసం అక్రమ నిర్మాణాలు అంతస్తుల బట్టి ఐదు పది ఆపై నే అప్పనంగా దోచుకుని అడ్డంగా ప్లాన్ లు ఇవ్వడానికి ఆయన పడిన కష్టం ఈ రాష్ట్రంలో ఏ నీతి లేని అధికారి కూడా పడి ఉండడు. అలా అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోసి అందుకు అడ్డుగా వస్తున్నారని ఓ టిపిఓ ఓ ప్లానింగ్ సెక్రటరీ పొట్టలు కొట్టి అక్రమ బిల్డింగ్ పై అంతస్తు వేయించిన ఘనత అప్పటి ఇప్పటి అవినీతి అధికారులకే దక్కిందని చెప్పాలి. ఇలాంటి ఉదంతం ఇప్పుడు సోషియల్ మీడియా లో చక్కర్లు కొడుతుంటే చీ ఇదేనా పురపాలక శాఖ అన్న పుకార్లు షికార్లు కొడుతున్నాయి.ఇదే గొప్ప అధికారుల పాలన లో ఒకరికి 40 వ డివిజన్ కొల్లపారం రోడ్డు లో ఓ నిర్మాణం సత్యమని అనిపించలేదని అందరికి ఆమ్యామ్య లు ఇచ్చిన ఈయనకు సత్యము కాదని ఆ బీల్డింగ్ పై వేసిన స్లాబ్ ను అతి తక్కువ రోజుల్లో అంటే స్లాబ్ కు వేసిన సిమెంట్ ఆరక ముందే అంతా కూల దోచేసారు. సరే ఇలా అక్రమ కట్టడాలు నిర్మాణం చేయడం సత్యం కాదు...ఇదే తరహాలో ఆయా డివిజన్ లలో నిర్మించిన అనేక నిర్మాణాలు అసత్యం కాదా ఓ సత్యాన్వేషి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అయితే ఇలా అక్రమ నిర్మాణాలు జరగడానికి ఓ వైసీపీ కార్పొరేటర్ కీలకం అయ్యాడనే ప్రచారం జోరుగా వినిపిస్తుంది. గతంలో కూడా ఆ కార్పొరేటర్ అవినీతి అధికారులు దెబ్బకి ఒక ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు కూడా వదంతులు వినిపించాయి.ఇన్ని పాపాలలో పట్టణ ప్రాణాలిక విభాగం పాలుపంచుకున్నట్లు ప్రత్యక్షంగా పరోక్షంగా ఆరోపనలు వినిపిస్తున్న ఆ సత్యాన్వేషి తో కలిసి సన్నాసి పనులు చేస్తూనే ఉన్నారని బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక పవిత్రమైన దర్గా కు చెందిన కాళీ స్థలాలు ఆ డివిజన్ లో ఉండటం వరమై కలిసొచ్చింది.ఈ దర్గా స్థలంలో అక్రమలు జరిగాయని బోర్డులు దర్శనమిస్తున్నాయి.ఇక అక్కడే జరిగే ప్రతి కట్టడం వెనుక ఒక డాన్ ఉండగా ఆ డాన్ కు అండగా ఆదే దర్గా స్థలాల్లో అక్రమణ చేసి అనేక అన్యాయాలకు పాల్పడుతూ తనకు మాత్రమే కుటుంబం ఉందని ఇతరులు కుటుంబాలను కించపరుస్తూ నీచమైన బ్రతుకు బతుకున్న ఓ బడుద్దాయి అండదండలు తో రెచ్చిపోతున్న సందర్భాలు కూడా చోటుచేసుకుంటున్నాయి.ఇన్ని జరుగుతుంటే పురపాలక కమిషనర్ ధ్యానచంద్ర ధ్యాసను కూడా దారి మళ్లించి ఆ సత్యాన్వేషి మరి కొంతమంది కలిసి కట్టడాలు కట్టించడం కూల్చడం చేస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోందని. ఇదంతా చూస్తున్న కొంతమంది నిర్మాణ దారులు కూటికి ప్రభుత్వం వచ్చిన వైసీపీ కార్పొరేటర్లదే హహ నడుస్తున్నదని కొత్త సీసాలో పాత సారా అన్న చందంగా ముందుచూపు కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన పై పెదవి విరుస్తున్నారు. ఇక ఈ అవినీతి అధికారుల తీరు మారేదెన్నడో మురికి కూపంలో ఉండి అవినీతి కంపు కొడుతున్న ఈ కార్పొరేషన్ ను కాపాడే వాడేవరో వేయి కళ్ళతో ఎదురుచూస్తూ ఉన్నారు కార్పోరేషన్ ప్రజలు.

# ఈ విద్యాసంవత్సరం నుంచే తల్లికి వందనం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తల్లికి వందనం ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని చంద్రబాబు కేబినేట్ నిర్ణయించింది. అలాగే పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణం తక్షణం ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. గత వైసీపీ ప్రభుత్వం నిషేదిత జాబితా నుంచి తొలగించిన ఏడు లక్షల ఏకరాల భూమిపై నిర్ణయం తీసుకునేందుకు కేబినేట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయిచింది. ఇక పెర్రో ఎలాయిస్ పరిశ్రమలకు విద్యుత్ చార్జీల సబ్సీడీ ఇవ్వాలని కేబినేట్ నిర్ణయించింది.ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం కేబినేట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా.. కేబినేట్ మంత్రులంతా పాల్గొన్నారు.. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ మీటింగ్ ఇంకా కొనసాగుతున్నది.గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగుల రేషనలైజేషనకు చంద్రబాబు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.. సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్న లక్ష్యంతో 1.27 లక్షల మంది సచివాలయం ఉద్యో గులను రేషనలైజేషన్ చేయాలని భావించిన ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో పలు పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం చంద్రబాబు కేబినెట్ భేటీలో తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అమలుకు సిద్ధం కావాలని చెప్పారు. అలాగే మత్స్యకార భరోసా అమలుకు రెడీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు చొప్పున ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం, రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు వెంటనే ప్రారంభమవుతాయని సీఎం వెల్లడించారు. నిషేధిత జాబితా నుంచి అక్రమంగా తొలగించిన భూములపై మంత్రుల కమిటీ ఏర్పాటు చేసేందుకు కేబినెట్ నిర్ణయించింది. ధాన్యం కొనుగోలుకు రూ.700 కోట్ల రుణం తీసుకునేందుకు కేబినెట్‌లో చర్చ జరిగింది. ఏపీ మార్క్‌ఫెడ్‌కు ప్రభుత్వ హామీ ప్రతిపాదనపై కేబినెట్ చర్చించింది. భూములపై మంత్రుల కమిటీ ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. వైసీపీ హయాంలో దాదాపు 7 లక్షల ఎకరాలు నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీనిపై అధ్యయనం చేసి ఆయా భూములను ఏం చేయాలన్న దానిపై కేబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది.

ధాన్యం కొనుగోలు కోసం రూ.700 కోట్ల రూపాయల రుణం తీసుకునేందుకు ఏపీ మార్క్‌ఫెడ్‌కు ప్రభుత్వ హామీ ప్రతిపాదనపై కేబినెట్‌లో చర్చ జరిగింది. గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల రేషన్లజేషన్ ప్రతిపాదనపై చర్చించారు. గ్రామ వార్డు సచివాలయాల్లో రియల్ టైం గవర్నెన్స్ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించి చర్చించారు. అలాగే ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు ఎలక్ట్రిసిటీ డ్యూటీ టారిఫ్ తగ్గింపు ప్రతిపాదనపై చర్చ జరిగింది.నాగావళి నదిపై గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్‌పై కుడి, ఎడమ వైపు మిని హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదించింది. కడప జిల్లా సీకే దిన్నె మండలంలో ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్ ఇన్ఫ్రా కార్పొరేషన్‌కు కేటాయించిన 2595 ఎకరాల బదిలీకి స్టాంపు డ్యూటీ మినహాయింపు ప్రతిపాదనపై కేబినెట్‌లో చర్చించారు. అభ్యంతరం లేని ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణ ప్రతిపాదన పైనా మంత్రి వర్గంలో చర్చ జరిగింది.

## విశాఖ ఉక్కుకు కేంద్ర సాయం ఓ చారిత్రక ఘట్టం : సీఎం చంద్రబాబు

విశాఖ ఉక్కుకు కేంద్ర సాయం ఓ చారిత్రక ఘట్టం అని అన్నారు సీఎం చంద్రబాబు. విశాఖ ఉక్కుకు కేంద్రం ప్రకటించిన సాయంపై మంగళగిరిలో మీడియా సమావేశం నిర్వహించిన చంద్రబాబు మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్ నిర్వాహనకు ఎప్పుడు ఏ ఇబ్బంది వచ్చినా ఎన్డీఏ ప్రభుత్వమే ఆదుకుందని తెలిపారు.స్టీల్ ప్లాంట్ ను కాపాడతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని.. ఈ విషయంలో పట్టుదలతో పనిచేశామన్నారు. ఏడు నెలలుగా చేసిన ప్రయత్నాలు ఈరోజు ఫలించాయని తెలిపారు చంద్రబాబు. అందరం కలిసి కష్టపడి స్టీల్ ప్లాంట్ ని అభివృద్ధి బాటలో నడిపించి మంచి పేరు తీసుకురావాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.ఉక్కు కర్మాగారానికి మద్దతు ఇచ్చినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర మంత్రి కుమారస్వామి లకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల హృదయాలలో విశాఖ ఉక్కుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్ కి మరిన్ని మంచి రోజులు రానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పెట్టుబడులకు భారత్ స్వర్గధామం: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ:దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు అవసరమైన అన్ని విధానపరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ వెల్లడించారు. దశాబ్దకాలంగా పెట్టుబడులకు భారతదేశం స్వర్గధామంగా మారిందన్నారు. ఎలెక్ట్రిక్ మొబిలిటీ రంగంలో తమ భవిష్యత్తును రూపొందించుకోవాలని భావిస్తున్న ప్రతి పెట్టుబడిదారుడికి భారతదేశం అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తుందన్నారు ప్రధాని నరేంద్ర మోడీ. ఈ సందర్భంగా దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్ టాటా, ఒసాము సుజుకి పేర్లను ఆయన ప్రస్తావించారు. భారతదేశ ఆటోరంగ అభివృద్ధికి అటు రతన్ టాటా ఇటు ఒసాము సుజుకి అద్భుతమైన సహకారాన్ని అందించారన్నారు. వారి లెగసీ, భారతదేశంలో ఆటో రంగ అభివృద్ధికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో భారత్ మొబిలిటీ ఎక్స్ పో – 2025 ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రారంభించిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం విజయవంతమైందన్నారు. కాగా మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో ఆటో పరిశ్రమ అభివృద్ధి కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ దశాబ్దం చివరకు ఎలెక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఎనిమిది రెట్లు పెరుగుతాయన్నారు ప్రధాని నరేంద్ర మోడీ. ప్రధానంగా గ్రీన్ టెక్నాలజీ, ఎలెక్ట్రిక్ వాహనాలు, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టి పెడుతుందన్నారు.ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధించి ఐదేళ్ల కిందట ప్రారంభించిన ఫ్రేమ్ టూ పథకం కింద రూ. 8,000 కోట్లకు పైగా సబ్సిడీ ఇచ్చినట్లు ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఈ సబ్సిడీల ఫలితంగా దేశవ్యాప్తంగా 16 లక్షలకు పైగా ఎలెక్ట్రిక్ బస్సులు ఏర్పాటయ్యాయన్నారు. ఒక్క ఢిల్లీ నగరంలోనే 1200 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ వాహనాలు నడుస్తున్నాయని ప్రధాని మోడీ వెల్లడించారు.గతంలో భారతదేశంలో రహదారుల పరిస్థితి దారుణంగా ఉండేదన్నారు. అయితే దశాబ్దకాలంలో నాణ్యమైన రోడ్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. దీంతో కార్లు ప్రత్యేకంగా ఎలెక్ట్రిక్ వాహనాలు కొనడానికి దేశ ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. దీంతో దేశవ్యాప్తంగా దాదాపు రెండున్నర కోట్లకు పైగా కార్ల అమ్మకాలు జరుగుతున్నట్లు ప్రధాని మోడీ వెల్లడించారు. అలాగే ఎలెక్ట్రిక్ వాహనాల అమ్మకాలను ప్రోత్సహించడానికి దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో చార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు.భారతదేశంలో ఆటో రంగం అభివృద్ధికి అనేక కారణాలున్నాయని ప్రధాని మోడీ వివరించారు. పట్టణీకరణ వేగవంతం కావడం ఇందుకు ప్రధాన కారణమన్నారు. అలాగే మధ్యతరగతి పెరగడం మరో కారణమన్నారు.ఇదిలా ఉంటే , భారత్ ఎక్స్ పో ...ఈనెల 22వ తేదీ వరకు జరుగుతుంది. ఈ సందర్భంగా వివిధ ఆటో కంపెనీలకు సంబంధించిన ఉత్పత్తులను ఈ ఎక్స్ పో ప్రదర్శించారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ. 11,440 కోట్లు - కేంద్రం అధికారిక ప్రకటన

న్యూఢిల్లీ:విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సిద్ధమైన కేంద్రం 11 వేల 440 కోట్ల రూపాయలతో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో గురువారం జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ప్లాంట్‌కు పునర్వైభవం వస్తుందని భావిస్తున్నారు.ఈ నిర్ణయాన్ని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో పాటు ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి వెల్లడించారు. ప్రధాని చొరవతోనే ఈనిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్యాకేజీపై తీసుకున్న నిర్ణయాన్ని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ ద్వారా తెలియజేశారు.రాష్ట్రంలోని ఓ జఠిలమైన సమస్య పరిష్కార దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేయడం ఆనందించదగిన పరిణామమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణకు కేంద్రం ప్యాకేజీ ప్రకటించడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రివైవల్ ప్యాకేజీ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ప్లాంట్ ఉత్పాదకత పెంచి లాభాల బాటలో పయనించేందుకు..ఈ ప్యాకేజీ ఉపకరిస్తుందన్నారు. ఏపీ అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారుస్టీల్‌ప్లాంటుకు కేంద్ర ప్యాకేజీని ఏపీ ప్రజలు స్వాగతిస్తున్నారని ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. కుమారస్వామి, నిర్మలాసీతారామన్, చంద్రబాబు కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు. ప్లాంటును మరింత సమర్థంగా నడిపించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు.

## ఢిల్లీ ఎన్నికల కోసం మేనిఫెస్టో ను విడుదల చేసిన జేపీ నడ్డా..!

న్యూఢిల్లీ:ఢిల్లీ ఎన్నికల కోసం మేనిఫెస్టో ను విడుదల చేసారు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా. మహిళా సమృద్ధి యోజన పేరుతో ఢిల్లి మహిళలకు ప్రతినెలా 2500 రూపాయలు.. మొదటి క్యాబినెట్ లో ఆమోదం చేస్తాం. పేద మహిళలకు గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ ఇస్తాం. హోలీ, దీపావళి పండుగల సమయంలో ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తాం. గర్భిణీ స్త్రీల కోసం 21000 రూపాయలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఢిల్లీ బస్తీల్లో 5 రూపాయలకే భోజనం అందించేందుకు అటల్ క్యాంటీన్ల ఏర్పాటు చేస్తాం.అలాగే దేశ రాజకీయాల్లో రాజకీయ నీతి సంస్కృతిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్చారు. గతంలో మేనిఫెస్టోలు ప్రకటించేవారు ఆ తర్వాత ప్రకటించిన వాళ్లు కూడా మర్చిపోయారు. బీజేపీ సంకల్ప పాత్రతో మేనిఫెస్టోలను ప్రకటించడమే కాకుండా వాటిని నిజం చేసి చూపిస్తుంది. బీజేపీ చెప్పింది చేస్తుంది, చెప్పనిది కూడా చేసి చూపిస్తుంది . మోడీ గ్యారంటీ.. అమలయ్యే గ్యారంటీ. 2014 లో 500 హామిలిస్తే, 499 అమలు చేశాం. 2019 లో 235 హామీలిస్తే, 225 అమలు చేశాం.. మిగతా హామీలు ప్రాసెస్ లో ఉన్నాయి.

## స్టీల్ ప్లాంట్ కోసం ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడం అభినందనీయం

### విశాఖ ఉక్కుకు కేంద్ర సాయంపై డిప్యూటీ సీఎం పవన్ కీలక ట్వీట్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థిక ప్యాకేజీ పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం రూ. 11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పవన్ కళ్యాణ్. ఆత్మ నిర్భర్ భారత్ దిశగా మోదీ దృక్పథం.. విశాఖ స్టీల్ ప్లాంట్ లో బలమైన స్తంభాలలో ఒకటిగా ఉంటుందని అన్నారు.“1966 లో విశాఖ ఉక్కు కర్మాగారం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమృత రావు, వేలాది మంది త్యాగం మన హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోతుంది. వారి రక్తం, కన్నీళ్లు నేడు తెలుగువారి గుర్తింపుకు పునాది వేసింది.ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వేలాది కుటుంబాలకు కొత్త ఆశలు సూచించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రంలో మన ప్రభుత్వం, విశాఖ ఉక్కు కర్మాగారం మనుగడ సాగించడమే కాకుండా అభివృద్ధి చెందుతుంది. తెలుగువారి గర్వానికి నిదర్శనంగా నిలుస్తుందని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నా” అని ట్వీట్ చేశారు పవన్ కళ్యాణ్.

## సూర్యఘర్ కనెక్షన్ల మంజూరులో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం...



**జిల్లాలో రెండు లక్షల గృహాలకు సూర్యఘర్ వెలుగుల లక్ష్యం....**
**సూర్య ఘర్ రిజిస్ట్రేషన్ లక్ష్యాలను వారంలోపు పూర్తి చేయండి....**
**లక్ష్య సాధనలో పొదుపు సంఘాల మహిళల భాగస్వామ్యం కీలకం....**
**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**
**ప్రజాభూమి,విజయవాడ**

జిల్లాలో ప్రతి ఇంటా సూర్యఘర్ వెలుగులను నింపాలని ఉద్దేశంతో రెండు లక్షలా సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందించేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను వారంరోజులలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా సౌర విద్యుత్ కనెక్షన్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్ లోని ఆయన కార్యాలయం నుండి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యఘర్ పథకం ద్వారా జిల్లాలో రెండు లక్షల గృహాలకు సౌర విద్యుత్ కనెక్షన్లు అందించాలనే లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటివరకు 45 వేల మంది సౌర విద్యుత్ కనెక్షన్ కొరకు పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఇందులో 35 వేలు గ్రామీణ ప్రాంతంలో, 10 వేలు పట్టణ ప్రాంతంలో ఉన్నాయన్నారు. పట్టణ ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేలా మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం అధిక రాయితినిచ్చి తక్కువ పెట్టుబడితో ఉచితంగా సౌర విద్యుత్‌ను పొందవచ్చునన్నా విషయాన్ని ప్రజలకు వివరించి లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలన్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్ కొరకు ఓసీ, బీసీ వర్గాలకు చెందిన స్వయం సహాయక బృందాలు రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. రూ. 20 వేలు లబ్ధిదారు వాటాపోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకులు రుణంగా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికీ పూర్తి రాయితీతో సౌర విద్యుత్ కనెక్షన్స్ పొందే అవకాశం ఉందన్నారు. లక్ష్య సాధనలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు భాగస్వామ్యం కీలకమన్నారు. వారంరోజులలోపు లక్ష్యసాధనకు చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగం పరంగా అన్ని విధాలా సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా www.pmsuryaghar.gov.in ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని.. సమీప సచివాలయం లేదా విద్యుత్ కార్యాలయం వంటివాటిని సంప్రదించి కూడా వారి సహాయంతో రిజిస్ట్రేషన్ చేసుకొనేలా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్‌డీఏ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు, జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్, జిల్లాకు మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు పజల భాగస్వామ్యం అవసరం

**రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయండి..**
**ఉప రవాణా అధికారి ఎ. మోహన్.**
**ప్రజాభూమి,విజయవాడ**



ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, రహదారి భద్రతా మాసోత్సవాల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసి రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు జిల్లాలో రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉప రవాణాశాఖ అధికారి ఎ. మోహన్ తెలిపారు.జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న రహదారి భద్రత మాసోత్సవాల నిర్వహణ పై రవాణా శాఖ ఉప రవాణా అధికారి ఎ. మోహన్ నగరంలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతా పట్ల ప్రజలలో పూర్తి అవగాహన కల్పించడంతో పాటు మోటర్ వాహనాల చట్టాల గురించి వివరించేలా జిల్లాలో నెల రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రమాదాల నివారణకు రవాణా శాఖ ఆధ్వర్యంలో పోలీస్, వైద్య ఆరోగ్య, ఆర్అండ్‌బి, జాతీయ రహదారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సహకారంతో అనేక కార్యక్రమాలను చేపట్టడం ద్వారా కొంత మేరకు ప్రమదాలను నివారించగలుగుతున్నామన్నారు. పూర్తి స్థాయిలో ప్రమాదాలను అరికటేందుకు ప్రజలలో అవగాహన కల్పించడం కీలకమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సీట్ బెల్ట్ హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేశామన్నారు. ట్రాఫిక్ నిబంధలను పాటించని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటున్నామన్నారు, లారీ బస్సు డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహించి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో గత ఏడాది 1343 రోడు ప్రమాదాలు సంభవించగా 431 మంది మరణించడం జరిగిందని 1159 మంది క్షతగాత్రులయారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం డ్రైవింగ్ సమయంలో ఫోన్ మాట్లాడటం రోడ్డు ప్రమాదాలకు అధిక కారణాలు అయ్యాయన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ లకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేస్తున్నప్పటికి ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కల్పించేందుకు రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరాలు అవగాహన సదస్సులు, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కళాశాలు. పాఠశాలలో సదస్సులు నిర్వహించడంతో పాటు ప్రమాదాలకు గల కారణాలను తెలియజేస్తూ రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించి విద్యార్థులను చైతన్య వంతులను చేస్తున్నామన్నారు. వాహన దారులు చేసిన చిన్న చిన్న తపిదాల వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణాంగా వారి జీవితాలతో పాటు కుటుంబ సభ్యులు, ప్రాయాణికుల జీవితాలు చిన్నాబిన్నమైన సంఘటనలను కళ్ళకు కట్టినట్టు తెలియజేస్తూ రూపొందించిన లగు చిత్రాలు, చాయ చిత్రాలు ప్రదర్శించడం ద్వారా డ్రైవర్ల ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చేందుకు మాసోత్సవాల ఎంతో దోహదపడుతాయన్నారు. జిల్లా యంత్రాంగం సహకారంతో పోలీస్, వైద్య ఆరోగ్య , ట్రాన్స్ పోర్ట్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, మోటర్ వాహనాల డీలర్లు, విద్యా శాఖ అధికారులు, ప్రైవేట్ డ్రైవింగ్ శిక్షణా కళాశాల యాజమాన్యం భాగస్వామ్యంతో భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నట్లు మోహన్ తెలిపారు. అనంతరం రహదారి భద్రతా గుడ్ సమరిటన్ పై రూపొందించిన పోస్టర్లను రవాణా అధికారులు విడుదల చేశారు.ప్రాతికేయుల సమావేశంలో రవాణాశాఖ అధికారులు ఆర్. ప్రవీణ్, కె. వెంకటేశ్వరరావు, కె. శివరాం గౌడ్, సత్యన్నారాయణ, అబ్దుల్ సత్తార్, రవాణా ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం. రాజుబాబు, వీడు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వాసు తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టండి...

**అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయండి..**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**
**ప్రజాభూమి,విజయవాడ**



స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాలను సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాల సాధనకు చేపట్టిన చర్యలపై శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, డ్వామా, కో–ఆపరేటివ్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు దిశ నిర్ధేశం చేయడం జరిగిందన్నారు. సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాలను సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిపేందుకు అధికారులు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశానికి వెన్నెముకైన రైతాంగం అభివృద్ధి చెందితే మిగిలిన రంగాలు మరింత అభివృద్ధి చేందే అవకాశం ఉంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయం పై రైతులలో మరింత అవగాహన కల్పించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబాడులు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడకం తగ్గించి పచ్చిరెట్ట ఎరువులు వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా భూ సారం పెరుగుతుందన్నారు. రైతుల కోసం నిర్వహించే పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన అధికారులు సిబ్బంది బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సందేహాలను నివృత్తి చేయడంలో వ్యవసాయంలో చేపట్టాల్సిన మెలుకువలను వివరించి ఆదాయ మార్గలను పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 131 ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉండగా కేవలం 69 సంఘాలను మాత్రమే ఎరువులు పురుగు మందులను విక్రయిస్తున్నాయని మిగిలిన వాటిలో విక్రయాలు నిర్వహించి రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రబీ సీజన్‌లో రైతులకు అవసరమైన వరి, మినుము, మొక్కజొన్న వంటి విత్తనాలు సిద్ధంగా ఉంచాలన్నారు. మామిడి, జామ, నిమ్మ, సపోటా వంటి ఫలసాయపు పంటలను చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని, కాంట్రాక్ట్ ఫార్మింగ్ పద్ధతి అమలు పై అవకాశాలను పరిశీలించాలన్నారు. పశు గణన కార్యక్రమాన్ని ఫిబ్రవరి మాసంతరంలోగా పూర్తి చేయాలన్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి హామి పథకం కింద జిల్లాలో 475 మిని గోకులాల షెడ్ల నిర్మాణం చేపట్టాలనే లక్ష్యాం కాగా 523 నిర్మాణాలను చేపట్టి 335 నిర్మాణాలను పూర్తి చేయడం అభినందనీయమని రైతులు కోరిన చోట షెడ్ల నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బ్రీడ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం ద్వారా ఆడ దూడల సంతతిని పెంచే కార్యక్రమంపై మరింత ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామి పథకం ద్వారా పశు గ్రాసం పెంపకాన్ని చేపట్టి రైతులకు పశుగ్రాసాన్ని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాల సాదనలో అధికారుల సమిష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.యం.ఎఫ్ విజయకుమారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలాజీ కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి దివాకర్ బాబు జిల్లా మార్క్ ఫెర్డ్ అధికారి కె. నాగమల్లిక, జిల్లా మార్కెటింగ్ అధికారి మంగమ్మ జిల్లా కో–ఆపరేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, మత్స్య శాఖ అధికారి చక్రాణి తదితరులు ఉన్నారు.

## చెత్త సేకరణలో ఎటువంటి లోపం లేకుండా ఉండాలి

**విజయవాడ నగర పాలక సంస్కరించార్జ్ కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్**
**ప్రజాభూమి,విజయవాడ**



చెత్త సేకరణలో ఎటువంటి లోపం లేకుండా ఉండాలని, ప్రతిరోజు నిత్యం వ్యర్థ సేకరణ కచ్చితంగా జరుగుతుండాలని, విజయవాడ నగర పాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 21వ డివిజన్, కృష్ణలంక ప్రాంతం మొత్తం పర్యటించి క్షేత్ర స్థాయిలో పరిసశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు నిత్యం వ్యర్థ సేకరణ జరుగుతుండాలని, ఆ వార్డ్ లోని తరచూ గా వ్యర్థాలు వేసే ప్రదేశాలను గుర్తించి, వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలని అధికారులను ఆదేశించారు.తదుపరి అదే డివిజన్లో ఏ పి ఎస్ ఆర్ ఎమ్ స్కూల్ వద్ద గల అన్న క్యాంటీన్ పరిశీలించారు. ఆహార నాణ్యత లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, పరిశుభ్రతలో ఎటువంటి లోటు లేకుండా చూసుకోవాలని అన్నారు.

## మహిళలలో రక్తహీనత, మతాశిశు మరణాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టండి..

**ప్రభుత్వ ఆసుపత్రులు అంగన్‌వాడీ కేంద్రాలలో పచ్చదనం పరిశుభ్రతను పాటించాలి..**
**జిల్లాకలెక్టర్ డా.జి.లక్ష్మీశ**
**ప్రజాభూమి,విజయవాడ**



వైద్య ఆరోగ్య శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంలో మహిళలు బాలికలలో రక్తహీనత నివారణ, మతాశిశు మరణాల కట్టడికి కృషి చేయడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం పచ్చదనం పరిశుభ్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై శుక్రవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలని ముఖ్యంగా బాలికలు మహిళలలో రక్తహీనతను నివారించడం మాతా శిశు మరణాలను పూర్తిగా అరికట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయిలో ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి 10 నుండి 19 సంవత్సరాల వయస్సులోపు కలిగిన బాలికలు, 15 నుండి 49 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన మహిళలకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి రక్తహీనతను గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్తహీనత కలిగిన వారికి అవసరమైన ఐరన్ టాబ్లెట్స్, ఇంజక్షన్లను, పౌష్టికాహారం అందించి రక్తహీనతను నివారించేందుకు వైద్య మహిళా శిశు సంక్షేమ అధికారులు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేయాలని సాధ్యమైనంతమేరకు ప్రభుత్వ ఆసుపతిలో ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది తరచు గర్భిణీల ఇళ్లను సందర్శించి రక్తహీనత సమస్య ఏర్పడకుండా పౌష్టికాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మాతా, శిశు సంరక్షణకు ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపకుండా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ దగ్గరి నుంచి గర్భిణీల ఆరోగ్యం వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని, ముప్పు అధికంగా (హైరిస్క్) ఉన్నవారి పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న స్వచ్ఛఆంధ్ర %–% స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని అమలు చేయడంలో వైద్య ఆరోగ్య మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి మూడవ శనివారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి ఆసుపత్రులు ప్రాంగణాలను పరిశుభ్ర పరిచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్ర పరిచి పౌష్టికాహారానికి సంబంధించిన ఆకుకూరలు, కూరగాయల మొక్కలను పెంచాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సంబంధిత అధికారులకు సూచించారు.సమావేశంలో డియంహెచ్‌వో యం. సుహాసిని, డిసిహెచ్ఎస్ డిసికె నాయక్, ఎన్‌టిఆర్ ఆరోగ్య ట్రస్ట్ జిల్లా కో–ఆర్డినేటర్ జె. సుమన్, మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపివోలు జి. మంగమ్మ, కె. నాగమణి, లక్ష్మీ బార్గవి, భాగ్యరేణుక, సత్యవతి, పుష్పవతి, నోడల్ ఆఫీసర్ సాయి గీత, ప్రోగ్రాం ఆఫీసర్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి...

**స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్ ద్వారా పరిసరాల పరిశుభ్రత..**
**పచ్చదనం– పరిశుభ్రత జిల్లాగా తీర్చిదిద్దుదాం.**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**
**ప్రజాభూమి,విజయవాడ**



ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా జిల్లాను పచ్చదనం– పరిశుభ్రతలో అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కోరారు.జిల్లాలో స్వచ్ఛఆంధ్ర – స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం అమలు పై జిల్లా కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి నెలా ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్‌గా పాటించాలని నిర్ణయించిన్నట్లు తెలిపారు. థీమ్‌జి జనవరి, 2025 "కొత్త సంవత్సరం–క్లీన్ స్టార్ట్" ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా "దైవభక్తి పక్కన పరిశుభ్రత" నినాదంతో ప్రతి ఒక్కరిని పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు చేసి బహిరంగంగా చెత్తవేసే అలవాటును అరికట్టడంతో పాటు మాస్ క్లీనింగ్ డ్రైవ్‌ల ద్వారా చెత్త, ముల్లపొదల వంటివి తొలగింపు, పరిశాలను శుభ్రపరచడం శిధిలాల తొలగింపు, బహిరంగ ప్రదేశాలు, బస్టాప్‌లు, మొదల్కైన వాటిలో మూసుకుపోయిన కాలువలను డ్రైయిన్‌లలో పూడిక తీయడం కమ్యూనిటీ మరియు పబ్లిక్ టాయిలెట్లను శానిటైజ్ చేయండి వంటి చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతను పాటిస్తానని ప్రతిజ్ఞ తీసుకుని ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛఆంధ్ర– స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలన్నారు. జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివస్‌లో భాగంగా గ్రామ, మండల పంచాయతీ స్థాయి అధికారులు తొలగించిన చెత్త రవాణాకు వాహనాలు అవసరమైన యంత్రాలు దాతల సహకారంతో సమకూర్చుకునేలా కృషి చేయాలన్నారు. అవసరమైతే మండలంలోని ఇతర గ్రామ పంచాయితీలకు చెందిన పారిశుధ్య సిబ్బందిని చెత్త కుప్పల తొలగింపు కోసం వినియోగించుకోవాలన్నారు. మిశ్రమ వ్యర్థాలు కలిగిన చెత్త నుండి ఆ ప్రదేశంలో తడి పొడి చెత్తను వేరు చేసి పెద్దమొత్తంలో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య పని ప్రారంభించే ముందు మరియు పని సమయంలోను చెత్తను తొలగించిన అనంతరం 8 కోణాల నుండి ఫోటోలు తీసి జిల్లా అధికారులకు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు ప్రాంగణాలలో నిర్వహించి పచ్చదనం పరిశుభ్రతలో అధిక ప్రాధాన్యతనిచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.వీడియోకాన్ఫరెన్స్‌లో డిఆర్‌వో ఎం.లక్ష్మి నరసింహ, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, డిపివో లావణ్య, డియంఅండ్ హెచ్‌వో యం. సుహాసిని, డ్వామా పిడి ఎ. రాము, డిఎస్‌వో పాపరావు, ఇండ్రస్ట్రీస్ జనరల్ మేనేజర్ సాంబశివరావు, జిల్లాకు చెందిన మున్సిపల్ కమీషనర్లు, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## పెళ్లిపేరుతో సొమ్ములు కొట్టేసి ఓ యువతి ప్రాణం తీసేందుకు దివ్యశేఖర్ కుట్ర

**భూ సమస్యలు, ఇతర సమస్యలపై వినతులు ఇచ్చిన అర్జీ దారులు**
**అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేసిన మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్**
**ప్రజాభూమి,విజయవాడ**



ఎస్టీ కులానికి చెందిన తనను నమ్మించి పెళ్లి చేసుకుని ఆరు నెలలు కాపురం చేశాక తన దగ్గర ఉన్న డబ్బులు మొత్తం వ్యాపారం కోసమని ఖర్చుపెట్టించి తరువాత తనను చంపేందుకు తూర్పు గోదావరి జిల్లా కొలమూరికి చెందిన దివ్యశేఖర్ అనే వ్యక్తి కుట్ర పన్నాడని ఓ బాధితురాలు గ్రీవెన్స్ లో వాపోయింది. అతని కుటుంబ సభ్యులతో తనను బందించి బ్లేడ్ లతో శరీరంపై గాయపరిచి ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించారని కన్నీటిపర్యంతం అయ్యింది.. ఆమెపై జరిగిన హత్యాప్రయత్నంలో తన శరీరం తీవ్రంగా కాలిపోయిందని.. దోషులను శిక్షించి తనకు న్యాయం చేయాలని పోలీసు అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం తన గోడు వెళ్లబోసుకుంది. అంతే కాకుండా తాను కొలమూరులో తిరిగితే చంపేస్తానని దివ్యశేఖర్ వారి కుటుంబ సభ్యులు బెదిరిస్తున్నారని.. వారు తనను బెదరించే ఆధారాలు కూడా తన వద్ద ఉన్నాయని.. దయ చేసి వెంటనే అధికారులు స్పందించి తనను చంపేందుకు యత్నించిన వారిని కఠినంగా శిక్షించి తనకు ప్రాణ హాణీ లేకుండా చూడాలని బాధితురాలు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ లకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. అర్జీని స్వీకరించిన నేతలు బాధిత మహిళకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి విచారించి దోషులకు కఠిన శిక్ష పడేలా చూడాలని ఆదేశించారు.గుంటూరు జిల్లా పెద్ద నెమలిపురి గ్రామానికి చెందిన శంకరయ్య అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. తనకు వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్ లైన్ చేయమంటే అధికారులు పట్టించుకోవడం లేదని.. ఆ భూమిని మరోకరు కబ్జా చేయాలని చూస్తున్నారని దయ చేసి తమ భూమిని తమకు ఆన్ లైన్ చేయాలని అర్జీ ఇచ్చి విన్నవించుకున్నాడు.చిత్తూరు జిల్లా విజయపురి మండలం కాళికాపురం గ్రామానికి చెందిన కె. వీరరాఘవులు విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వంలో తమ భూమిని వైసీపీ నాయకుడు ఆక్రమించుకున్నాడని.. దీనిపై అధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని. దయ చేసి సర్వే చేసి తన భూమి తనకు ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశాడు.గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లికి చెందిన కూనపరెడ్డి రమేష్ విజ్ఞప్తి చేస్తూ.. విజయవాడ కృష్ణలంకకు చెందిన యశ్వంత్ రెడ్డి, వీరాస్వామిలు తన వద్ద అప్పుగా రూ. 17 లక్షలు డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వమంటే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని.. వారిపై చర్యలు తీసుకొని తనకు డబ్బులు వచ్చేలా చూడాలని వేడుకున్నాడు.తాము ధర్మారావు కోఆపరేటీవ్ షుగర్స్ లిమిటెడ్ కంపెనీలో పనిచేసి ఉన్నామని తమకు 2013 నుండి 2022 వరకు రావాల్సిన జీతాలు ఇంకా రాలేదని వెంటనే తమకు రావాల్సిన పెండింగ్ జీతాలు ఇప్పించి ఆదుకోవాలని వారు వేడుకున్నారు.

## రోడ్లపై ఆవులను వదిలిన యజమానులకు రూ. 10,000 జరిమానా

**ప్రజాభూమి,విజయవాడ**

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు రోడ్లపై ఆవులను వదిలిన యజమానులకు రూ. 10,000 జరిమానా విధించనున్నట్లు ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ తెలిపారు. రోడ్లపై పశువులను వదిలిపెట్టడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం, ప్రమాదాలు సంభవించడం, ప్రజలకు అసౌకర్యం కలిగించే అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ చర్యల్లో భాగంగా, ఆవులను రోడ్లపై వదిలిపెట్టకుండా నియంత్రించేందుకు అజిత్ సింగ్ నగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కాటిల్ షెడ్ లో గోవుల ఆరోగ్య సంరక్షణ కోసం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్. రెడ్డి పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు.ప్రజలందరూ రోడ్లపై పశువులను వదిలిపెట్టకుండా సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం, పర్యావరణం పరిరక్షణే ఈ చర్యల ప్రధాన లక్ష్యమని అన్నారు..

## కూటమి ప్రభుత్వంలో అరాచకాలు ఎక్కువయ్యాయి

**వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి–నేను అక్రమాలు చేయలేదు**

**నా దగ్గర పక్కా ఆధారాలున్నాయి**

**రామలింగా రెడ్డి**



**ప్రజాభూమి, పులివెందుల**

కూటమి ప్రభుత్వంలో అరాచకాలు ఎక్కువ అయ్యాయని, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథరెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడా లని వైసిపి మండల అధ్యక్షుడు వేల్పుల రామ లింగా రెడ్డి (రాము) ధ్వజమెత్తారు. శుక్రవారం జగన్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ 2015లో టిఫిన్ కంపెనీలో ఏజెంట్ గా ఏ డి ఎం సి ఎర్రగుంట్ల వారు ఇచ్చిన ఆధారాలు పక్క ఉన్నాయన్నారు. ఎన్సిఎల్టి అంటే అర్థం కూడా పార్థసారధి రెడ్డికి తెలియదన్నారు. ఎన్సిఎల్టి అంటే ఏమిటి అని ముందు అర్థం తెలుసుకోవాలన్నారు. 2019లో వాసుదేవన్, టేక్ కేర్ఇచ్చారన్నారు. డైరెక్టర్ ధర్మాలింగం విజయ్ కుమార్ నన్ను టేక్ కేర్ గా తీసుకోవడం జరిగింద న్నారు. చాలా ఏళ్లనుంచి నేను వ్యాపారం చేస్తున్నా నన్నారు. నా టర్నోవర్ రూ.110 కోట్లు. గనుల లీజులో నేను ఎలాంటి అక్రమాలు చేయలేదు. నాపై పార్థసారథి రెడ్డి చేసిన ఆరోపణల్లో నిజం లేదు. నా వ్యాపారానికి సంబంధించి అన్ని రికార్డులు పక్కాగా ఉన్నాయి' అని ఆయన తెలిపారు. మైనింగ్లలో ఎలాంటి ఇల్లీగల్ వ్యాపారం చేయలేదన్నారు. వేల్పులలో రెండు మనసులు ఉన్నాయని ఒకటి విశ్వం శెట్టి, సుకుర్ భాష లు చేస్తున్న పనిని ఏ రోజే గాని ఆటంకం కలిగించలేదని ఆయన అన్నారు. టిఫిన్ కంపెనీలో ఉన్న 15 కోట్లు విలువచేసే మెటీరియల్ను కాపాడేందుకు ఎంతో కృషి చేశాన న్నారు. 13వ తేదీ అక్కడున్న మెటీరియల్ ను మొత్తం టిడిపి నాయకులు తరలించడం జరిగిం దన్నారు. వారే దోచుకుని దాచుకుంటున్నారన్నారు. మా గ్రామ ప్రజలు నాకు ఓటమి లేకుండా చూస్తున్నారన్నారు.ఇంత వరకు నాకు ఓటమినేదే లేదన్నారు. వైయస్ కుటుంబానికి రుణపడి ఉన్నానన్నారు. వారికోసం ప్రాణమిచ్చేదానికైనా సిద్ధంగా ఉన్న అన్నారు. బ్రతికినంత కాలం నా కుటుంబం వైఎస్ కుటుంబంను విడిచిపెట్టమన్నా రు. కుటుంబాలలో చిచ్చులు పెట్టడం, ఇప్పటికైనా హత్యా రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. మా గ్రామ ప్రజలు సర్పంచ్ గా నాలుగు సార్లు నన్ను గెలిపించడం జరిగిందన్నారు. నీ తమ్ముళ్లను తాగుబోతులు చేసి నీ స్వార్థానికి వాడుకుంటున్నావన్నారు. ఎర్రచంద నంలో నాకు భాగం ఉంటే నీకు కూడా భాగం ఉన్నట్టే కదా అని ఆయన అన్నారు. ముస్లింలు భూమి కబ్జా చేయడం జరిగిందని చెప్పడం దారు ణమన్నారు. అది పక్కాగా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 2000 సంవత్సరం నుండి వ్యాపారం చేస్తున్నా అన్నారు. ఒక కంపెనీలో 110 కోట్లు, మరో కంపెనీలో 70 కోట్లు పక్కాగా టాక్సు కడుతున్నానని ఆయన అన్నారు. ఏ అధికారిని పంపిస్తావో పంపించుకో పక్కాగా ఉన్నానని ఆయన అన్నారు. నిన్ను ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు కేవలం వేములకే పరిమితం చేశారని ఆయన అన్నారు. మూడు రోజుల కిందట అమా యకులైన పిల్లలను దారుణంగా కొట్టడం ఏంటన్నా రు. ప్రభుత్వం వచ్చింది ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలన్నారు. మీరు దోచుకోవాల్సినంత దోచుకొని నా మీద నిందలు వేయడం మంచి పద్ధతి కాదన్నారు. నేను చేస్తున్న పనులన్నీ పక్కాగా ఉన్నాయని మచ్చలేని తెల్ల పేపర్ లాంటి వాడిని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప,నాగెళ్ళ సాంబశివా రెడ్డి ,బయపరెడ్డి, రసూల్, తదితరు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాభూమి, పులివెందుల**




రోడ్డు ప్రమాదాల నివారణకు ఆర్టీసీ డ్రైవర్లు జాగ్ర త్తలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి ప్రసాద్, ఆర్టీసీ డిఎం రామకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ గ్యారేజ్ లో 36వ జాతీయ భద్రత వారోత్సవాల లో భాగంగా డ్రైవర్ల కు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు జాగ్రత్తలు పాటించడం వల్ల ఎటువంటి ప్రమాదాలు సంభవించవ న్నారు. ప్రయాణికులను సురక్షిత గమ్యాలకు చేర్చవచ్చని,రోడ్డు ప్రమాదాలు చాలా వరకు మానవ తప్పిదం వల్లే జరుగుతున్నా యన్నారు.జాగ్రత్త జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. డ్రైవర్లు ప్రశాంతమైన మనసుతో విధులకు హాజరు కావాలన్నారు. ప్రమాదం జరగకుండా ఉండేందుకు సంబంధిత అధికారులు చెప్పే సలహాలు సూచనలు పాటించా లన్నారు. కార్యక్రమంలో ఎస్టిఎఫ్ కుళ్లాయప్ప, ఎస్బిఐ గోపాల్ రెడ్డి, మోటార్ వెహికల్ కార్యాలయ సిబ్బంది ఇలియాజ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పట్టణ కన్వీనర్లకు ఘనసన్మానం

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల వైసీపీ పట్టణ కన్వీనర్లు ఎన్నికైన హాల్ గంగాధర రెడ్డి, హఫీజ్ లకు సన్మాన కార్యక్ర మాన్ని శుక్రవారం జే సి యస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్ ఆద్వర్యం లో నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప ల చేతుల మీదుగా వారిని దుశ్యాలవాలతో, పులహారాలతో సత్కరిం చారు. ఈ సందర్భంగా కన్వీనర్లు మాట్లాడుతూ మాపై నమ్మకంతో పార్టీ అధిష్టానం ఈ పదవిని కట్టబెట్టినందుకు, వైకాపా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎంపీ అవినాష్ రెడ్డికి, వైయస్ భాస్కర్ రెడ్డికి, వైయస్ మనోహర్ రెడ్డికి, వైయస్ మదన్మోహన్ రెడ్డికి, దేవి రెడ్డి శివశంకర్ రెడ్డికి, వైయస్ కుటుంబ సభ్యులకు, వైకాపా నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వైకాపా పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నా రు. నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నా రు. ఈ కార్యక్రమం లో నూర్ భాషా సంఘం అధ్య క్షులు రసూల్ ,కౌన్సిలర్ ఖాదర్ భాషా, వైకాపా నాయకులు సిద్దయ్య ,పద్మనాభ రెడ్డి, అరకట వేముల దేని, ఆర్ సి డి ఎస్ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి వేడుకలు

**జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్**

**ప్రజాభూమి, వేంపల్లె**



శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి సందర్భంగా జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో వేంపల్లి లోని తన కార్యాలయంలో శుక్రవారం శ్రీ కృష్ణ దేవరాయలు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అంటూ, తెలుగు భాష జాతి వైభవాని నలు మూలలకు చాటి చెప్పిన విజయనగర సామ్రాజ్య వీరులు, అఖండ భారత మహా చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తిరుమలశెట్టి నాగ మల్లికార్జున, మహబూబ్ బాషా, పరశురాముడు, శీను, శేషు, మహేష్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల పరీక్ష కేంద్రం వద్ద ఉద్రిక్తత

**తెలుగు తమ్ముళ్లు బాహాబాహి**

**పరీక్ష కేంద్రం వద్ద ధర్నా నిర్వహించిన ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి**

**పోలీసుల చొరవతో సద్దుమనిగిన వివాదం**

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల పట్టణంలోని అహోబిలాపురం పాఠశాలలో నియోజకవర్గానికి సంబంధించిన రేషన్ డీలర్లకు వ్రాత పరీక్ష కేంద్రం వద్ద శుక్రవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. తెలుగు తమ్ముళ్లు బాహాబాహి దిగారు. వేంపల్లి కు చెందిన ప్రకాష్ అనే వ్యక్తిని కొంతమంది అదే వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కిడ్నాప్ చేసి చొక్కా చించి అతడిపై దాడికి పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి,ఎమ్మెల్సీ అనుచరులు పరీక్ష కేంద్రం వద్దకు చేరుకొని కొందరు తెలుగుదేశం నాయకులు



కిడ్నాప్ చేసిన ప్రకాష్ ను పరీక్షా కేంద్రం వద్దకు తీసుకొచ్చేంతవరకు పరీక్ష కేంద్రంలోనికి ఎవరిని కూడా వెళ్ళనివ్వనని గేటుకు తాళాలు వేసి తన అనుచరులతో ఆమె ధర్నా కు దిగారు. వేంపల్లి తెలుగుదేశం కార్యకర్తలు రాంగోపాల్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేపట్టారు .దీంతో మరింత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి తెలుగు తమ్ములను చెదరగొట్టారు.ఈ విషయం తెలుసుకున్న ఆర్డీవో చెన్నయ్య, డి. ఎస్. పి మురళి నాయక్, సిఐలు నరసింహులు,రూరల్ సీఐ వి రమణ,ట్రాఫిక్ సిఐ హాజీవలి లు పరీక్ష కేంద్రం వద్దకు చేరుకొని ధర్నా చేపడుతున్న ఉమాదేవిని ధర్నా విరమించాలని కోరారు. కిడ్నాప్ చేసిన ప్రకాష్ అనే వ్యక్తిని పరీక్షా కేంద్రం వద్దకు తీసుకువచ్చే వరకు ధర్నా విరమించమని ఆమె తెగేసి చెప్పడంతో అతడిని తీసుకురావాలని నాయకులతో చర్చించారు. బీటెక్ రవి చరవాణిలో ధర్నా విరమించాలని ఉమాదేవిని కోరినట్లు సమాచారం. అనంతరం మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి జోక్యం చేసుకొని వేంపల్లి

## డాక్టర్ నిర్లక్ష్యం వల్ల వ్యక్తి మృతి న్యాయం జరగాలంటూ కుటుంబ సభ్యులు డిమాండ్

**ప్రజాభూమి పోరుమామిళ్ల:**



మండలంలోని రామయపల్లె గ్రామానికి చెందిన కారు రామయ్య పోరుమామిళ్ల పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం వికటించి మృతి చెందాడని అతని కుటుంబ సభ్యులు తెలియచేశారు. రామయ్య మృతికి డాక్టర్ నిర్లక్ష్యం కారణమనివారు ఆరోపిస్తున్నారు. గురువారం రాత్రి రామయ్య కడుపులో గుండెల్లో మంటగా ఉందని ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ కు తెలపగా డాక్టర్ అన్ని వివరాలు కనుక్కొని కడుపులో గ్యాస్ తగ్గడం కోసం ఇంజక్షన్, టాబ్లెట్లు, ఇచ్చినట్లు తెలుస్తుంది రామయ్య కొద్దిసేపటి తర్వాత ఇంటికి వెళ్ళదని అక్కడ వాంతులు ఎక్కువ కావడంతో తిరిగి ఆసుపత్రికి వచ్చాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆసుపత్రిలో రామయ్య



పరీక్షించిన డాక్టర్ నాడి పట్టుకుని చూడగా నాడి అందకపోవడంతో అతను మరణించినట్లు వైద్యుడు ధృవీకరించారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆవేశంతో డాక్టర్ పై తిరగబడ్డారు. ఆయన వెంటనే అక్కడినుండి వెళ్ళిపోయి ఎదురుగా ఉన్న పోలీస్ స్టేషన్లో ఈ విషయం తెలిపారు. కుటుంబ సభ్యులు రామయ్య శవవంతో రాత్రి నుండి ఉదయం వరకు ఆసుపత్రిలోనే ఉంచి ధర్నా నిర్వహించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి కేసు నమోదు చేసి రామయ్య మృతదేహాన్ని శవపరీక్ష కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## పంట నమోదు, ఈ కేవైసి పూర్తయితేనే రైతులు ప్రభుత్వ పథకాలకు అర్హులు

**ప్రజాభూమి ముద్దనూరు**



పంటలు వేసిన రైతులు పీకేవైసీ, పంట నమోదు చేయించుకుంటేనే వ్యవసాయ ప్రభుత్వ పథకాలు అర్హులని అర్హులని వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.మండల పరిధిలోని కె.తిమ్మాపురం పెనికలపాడు రైతు సేవా కేంద్రాలను సందర్శించారుఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో పని చేసే సిబ్బంది అన్ని రిజిస్టర్లు ను సక్రమంగా రాసి అప్డేట్ చేసి పెట్టుకోవాలి అని సిబ్బందికి సూచించారు.అలాగే పంట నమోదు పూర్తి అయిన ప్రతి రైతుకు ఈ కేవైసి పక్రియ పూర్తి చేయాలి అని సూచించారు.తిమ్మాపురం ఆర్ యస్ కె ఈ కేవైసి పక్రియను పరిశీలించి ,ఈ కేవైసి పక్రియ ను వేగవంతం చేయాలి అని తెలిపారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ కేవైసి చేయించుకోవాలని అని తెలిపారు.ఈ కేవైసి పక్రియ బయోమెట్రిక్ ద్వారా గాని,ఆధార్ నెంబరుకు లింక్ అయిన ఫోన్ నెంబరుకు ఓటిపి వస్తుంది. తద్వారా గాని ఈ కేవైసి చేయించుకోవచ్చును అని తెలిపారు.గ్రామంలో అందుబాటులో లేకుండా దూర ప్రాంతాల్లో ఉన్న రైతులు ఫోన్ ద్వారా ఓటిపి తెలిపి ఈ కేవైసి చేయించుకోవాలని తెలిపారు.తదుపరి రాజు గురువాయ పల్లె గ్రామంలో సాగు చేసిన శనగ పంట ను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు.అలాగే పెనికలపాడు గ్రామంలో రైతు ఆర్.రమాంజినేయుల రెడ్డి సాగు చేసిన వేరు శనగ పంటను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు.వేరు శనగ పంట పూత మరియు ఊడలు దిగే సమయంలో ఎకరానికి5 బస్తాలు జిప్సం వేసుకుంటే కాయ నాణ్యత పెరిగి, నూనె శాతం బాగా వచ్చి, మంచి దిగుబడులను పొందవచ్చును అని అన్నారు.రభిలో సాగు చేసిన అన్ని పంటలను తప్పనిసరిగా రైతులు పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యంపీఈఓ యమ్.జ్యోతి, గ్రామ రైతులు ఆర్.నారాయణరెడ్డి, రామ చంద్రారెడ్డి,జగన్ మోహన్ రెడ్డి, లు తదితర రైతులు పాల్గొన్నారు.

## చౌక దుకాణం డీలర్ల పరీక్షకు 86 మంది హాజరు

**29 మంది గైర్హాజర్**

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల నియోజకవర్గం వ్యాప్తంగా నిర్వహిం చిన చౌక దుకాణ డీలర్ల రాత పరీక్షను శు క్రవారం పట్టణంలోని అహోబిలపురం పాఠశాలలో నిర్వ హించారు.ఈ చౌక దుకాణాల రాత పరీక్షకు నియో జకవర్గంలోని పులివెందుల, వేంపల్లి, వేముల, తొండూరు, సింహాద్రిపురం, లింగాల మండలంలోని గ్రామాల నుండి మొత్తం 115 మంది దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం ఈ రాత పరీక్షకు 115 మందికి గాను 86 మంది హాజరైనట్లు డిప్యూటీ తాసిల్దార్ సుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ 86 మంది చౌక దుకాణాలకు పరీక్షలు రాసినట్లు తెలిపారు. తొందరలో పరీక్ష రాసిన వారి మార్కులను విడుదల చేయడం జరుగుతుందన్నారు.

## శివమాలధారణ ఎంతో పవిత్రం

**ప్రజాభూమి పులివెందుల టౌన్**



పులివెందుల మండలం పరిధిలోని ఎర్రబల్లి హరిజనవాడ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శివమాలలు శుక్రవారం ధరించారు. శ్రీ గుండాలయ్య మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శివయ్య మాల ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడుతూఎన్నో జన్మలు చేసుకున్న పుణ్యమో ఈ జన్మలో శివదీక్ష మాల ధరించడము ఎంతో శుభదినం అన్నారు. ఈ మాఘ మాసంలో శివమాల వేసే భక్తులు కు ఒక జత వస్త్రములు. మండలము వేసే ప్రతి శివ స్వాములకు వితరణ చేయడం మంచి పుణ్య కార్యక్రమం అన్నారు. స్వామి మేము శివమాల ధరిస్తాము అనిమాకు ఒక జత బట్టలు కావాలంటే అంటే అలాంటి వారికి వితరణగా అందించేందుకు సంసిద్ధంగా ఉంటా అన్నారు.ఎంతో పవిత్రంగా ఇంటిళ్ల పాటీ సంతోషంగా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్టు ఆయన తెలిపారు. మహాశివరాత్రి కి 41 దినము దీక్షతో శివుని భక్తిశ్రద్ధలతో వేడుకొని ఈ 41 వదినం మహాశివరాత్రికి సంతోషంగా బయలుదేరాలని స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి హరిజనవాడ శివ స్వాములు పాల్గొన్నారు.

## వైకాపా మండల అధ్యక్షునికి సన్మానం

**ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)**



సింహాద్రిపురం మండలం వైకాపా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని వైకాపా నాయకులు శుక్రవారం ఆయన నివాసంలో కలిసి దుశాల్వాతో పూలహారతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండవసారి సింహాద్రిపురం మండలం అధ్యక్షునిగా ఎంపిక చేసిన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డికి, వైఎస్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు. మండలంలో నాయకులకు కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరింపజేసినందుకు కృషి చేస్తానన్నారు.

## 8వ పే కమీషన్ ఏర్పాటు పట్ల కేంద్రానికి కృతజ్ఞతలు

**ప్రజాభూమి, ప్రొద్దుటూరు**

ప్రొద్దుటూరు డివిజన్ (ప్రొద్దుటూరు, జమ్మలమడుగు మరియు మైదుకూరు నియోజకవర్గాలు) కు చెందిన మాజీ సైనికులు, వీరనారీమణులు మరియు వారి కుటుంబ సభ్యులు 8వ పే కమీషన్ ఏర్పాటు నిర్ణయాన్ని హర్షించడంతో పాటు, దీనికి కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రకటన ద్వారా తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పే కమీషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, సైనికులు, మాజీ సైనికులు మరియు వీరనారీమణులకు మరింత మెరుగైన జీతభత్యాలు అందనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు డివిజన్ సైనిక సంఘం అధ్యక్షులు నేట్ల బాల వీరా రెడ్డి మాట్లాడుతూ ఈ నిర్ణయం దేశ రక్షణకు తమ జీవితాలను అంకితం చేసిన సైనికుల సంక్షేమానికి మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ, సైనికుల శ్రేయస్సు కోసం మరింత కార్యచరణలు చేపట్టాలని కోరారు.

## ఈ నెల 20 నుండి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం

**ప్రజాభూమి, ప్రొద్దుటూరు**



జిల్లా వ్యాప్తంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం ఈ నెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి నెల 2వ తేదీ వరకు జరుగు సందర్భంగా శుక్రవారం కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హనీఫ్ బాబా ఆధ్వర్యంలో ఆశా ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణా శిభిరం నిర్వహించారు. ప్రతి కుటుంబాన్ని సందర్శించి చర్మం పై స్పర్శ లేని మచ్చలు పొడలు ఉంటే వారిని, చర్మం పై పాలి పోయిన లేక రాగి రంగు లో పొడలు మచ్చ లు ఉన్న వారిని గుర్తించాలని వైద్యాధికారి సూచించారు. ఆశా ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే కు వచ్చినప్పుడు ప్రజలు అనుమానిత లక్షణాలు ఉంటే చూపించుకోవాలని, యం. డి. టీ మందులతో కుష్టు వ్యాధి నయం అవుతుంది అని, అందరూ కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. సర్వే కు కావలసిన మెటీరియల్ ను ఆశా కార్యకర్తలకు అందించారు. ఈ కార్యక్రమంలో సీ హె చ్ ఓ కృష్ణమ్మ, సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు వేమన జయంతి సందర్భంగా ర్యాలీ

**ప్రజాభూమి, ప్రొద్దుటూరు**

ఈ నెల 19వ తేదీ ఆదివారం వేమన జయంతి సందర్భంగా గాంధీరోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం దగ్గర నుండి శివాలయం రోడ్డులోని వేమన కాంస్య విగ్రహం వరకు శోభాయాత్ర నిర్వహిస్తున్నామని వేమన సేవా సమితి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వేమన కాంస్య విగ్రహానికి పూలమాల అలంకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం శ్రీ అగస్తేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం 9–30 గంటలకు వేమన సేవా సమితి అధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించే సభలో ముఖ్య అతిథులుగా డీఎస్పీ యం. భక్తవత్సలం ఎంఈఓ బి. సావిత్రమ్మ, విశిష్ఠ అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డి.కె. చదువుల బాబు, అగస్తేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, గౌరవ అతిథులుగా గౌరఎధ్యక్షులు వేమన సేవా సమితి డాక్టర్ డి. నాగదస్తగిరిరెడ్డి, యస్. రాంప్రసాద్ రెడ్డి, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం - ఎమ్మెల్యే బడేటి

**ప్రజాభూమి,ఏలూరు**

గత వైసిపి పాలకులు తమ దుర్మార్గపాలనలో సృష్టించిన సమస్యల చెరనుండి ఏలూరు నియోజకవర్గానికి విముక్తి కల్పించడమే తన ధ్యేయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వ్యాఖ్యానించారు. ఇదేక్రమంలో ఏలూరు నగరంలో ఎక్కడా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి యజ్ఞాన్ని నిరాటంకంగా సాగించేందుకు, సంక్షేమ ఫలాల్ని అర్హులకు అందించేందుకు ఏలూరు నియోజకవర్గ వ్యాప్తంగా విశేష కృషిచేస్తున్నారు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అదేక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలో దశాబ్దాలకాలంగా అపరిష్కృతంగా నిలిచిపోయిన ప్రధాన సమస్యలకు సైతం పరిష్కారాలు లభించేందుకు మార్గం సుగమం అవుతూ వచ్చింది. దీంతో అనేకమంది ప్రజలు ఆయన్ని కలిసేందుకు, సమస్యల్ని విన్నవించేందుకు ఆసక్తిచూపిస్తున్నారు. ఇదేక్రమంలో శుక్రవారం ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పలువురు తమ వినతులందించేందుకు క్యూకట్టారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతిఒక్కర్నీ ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఇదేక్రమంలో ఏలూరు పత్తేబాద రైతుబజార్ వద్ద పార్కింగ్ అంశంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఏలూరు ట్రాఫిక్ సిఐ,ఎస్ లక్ష్మణరావును ఆదేశించారు. నగరంలో ఎక్కడా ట్రాఫిక్ సమస్యల లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గత వైసిపి పాలకులు చేసిన అరాచక పాలనతో ఏలూరు నియోజకవర్గంలో అనేక ప్రజా సమస్యలు తిష్టవేశాయన్నారు. వాటన్నింటినీ దశలవారీగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నానని అన్నారు. ప్రజలు కూడా తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నాయకులు పెద్ది బోయిన శివ ప్రసాద్ త్రిపర్ణ రాజేష్,తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్..

**రానున్న నూరు రోజుల్లో అత్యంత పరిశుభ్ర జిల్లాగా ఏలూరు జిల్లాను తీర్చిదిద్దడమే లక్ష్యం..**

**మాసానికోక థీమ్ తో 12 మాసాలకు 12 నినాదాలతో కార్యక్రమ నిర్వహణకు చర్యలు..**

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు**



ఏలూరు స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కింద రానున్న వందరోజుల్లో అత్యంత పరిశుభ్ర జిల్లాగా ఏలూరు జిల్లాను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమం నిర్వహణపై సంబంధిత అధికారులకు కలెక్టర్ వెట్రిసెల్వి దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ కార్యక్రమం పటిష్టవంతంగా అమలుచేసేందుకు ఆయా శాఖల వారీగా నోడల్ అధికారులను నియమించాలన్నారు. ఏలూరు నగరంలో శనివారం పాత బస్టాండు ప్రాంతంలో స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివాస్ కార్యక్రమ నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమీషనరును కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా శ్రమదానం, మానవహారం, ప్రతిజ్ఞ, ఆయా ప్రాంతాల్లోని పరిసరాలను పరిశుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టాలన్నారు. ఈసమయంలో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమాల్లో స్థానికులను, కళాశాల విద్యార్థులను, వాకర్స్ అసోషియేషన్స్ లను, స్వచ్ఛంధ సంస్థలను, ప్రజాప్రతినిధులను పెద్దఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని హాకర్స్, ఇతర ఆహార పదార్ధాల విక్రయాలకు సంబంధించిన షాపులను హెల్త్ ఇన్స్పెక్టర్లతో గుర్తించి వాటిలో ఆహార పదార్ధాలు హ్యాండ్లింగ్ పరిశుభ్రత పాటించడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని ఆయా షాపులకు ఒకటి నుంచి పది వరకు ర్యాంకులను ఇవ్వాలన్నారు. చెత్తతీసివేసిన కూడల్లో తిరిగి చెత్తవేసేందుకు వీలులేని విధంగా ఆపరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచేందుకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మార్కెట్, బస్టాండు, రైల్వేస్టేషన్ తదితర పరిసరాలు పరిశుభ్రతతో ఉండేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వీలైన చోట్లా మొక్కలను నాటేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, నగరపాలక కమీషనరు ఎ. భానుప్రతాప్, డిపివో కె. అనురాధ, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, ఇన్ చార్జి ఉపరవాణా కమీషనరు కెఎస్ఎంవి కృష్ణారావు, ఆర్ టిసి పిఆర్వో నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన చట్టాలనుకాపాడాలి

**ఆదివాసి గిరిజన సంఘం.**

**ప్రజాభూమి,బుట్టాయగూడెం.**



ఆదివాసి గిరిజన చట్టాలను కాపాడాలని ఆదివాసి గిరిజన సంఘం, ఏలూరు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ స్థానిక పత్రికలకు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో గిరిజనులకు ఎస్.డి .సి కోర్టు తీర్పులు ఉన్నప్పటికీ గిరిజనేతరులకు అనుకూలంగా ప్రొటెక్షన్ ఆర్డర్ ఇచ్చిన ఎమ్మార్వోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని జైనవారిగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెం41-2లోయ2-50 సెంట్లు భూమిలో గిరిజనేతరులకు అనుకూలంగా బుట్టాయిగూడెం తహసిల్దార్ (గిరిజనేతరులైన కొప్పుల నారాయణస్వామికి) రక్షణ కల్పించారని ప్రొటెక్షన్ ఆర్డర్ జారీ చేయడం జరిగిందన్నారు. ఇరుపక్షాల రికార్డు వెరిఫికేషన్ చేయకుండా ఏకపక్షంగా గిరిజనేతరులకు అనుకూలంగా ఆర్డర్లుఇచ్చినట్లు ఆరోపించారు. సదరు సర్వేనెంబర్ ఎస్ డి సి కోర్టు 15/2002 సంవత్సరంలో గిరిజనులకు అనుకూలంగా జడ్జిమెంట్లు ఇచ్చి ఉన్నప్పటికీ కాసులకి అమ్ముడుపోయి గిరిజనేతరులకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని బుట్టాయగూడెం తహసిల్దార్ పై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. గిరిజన చట్టాలు రక్షించాల్సిన మండల రెవెన్యూ అధికారులే గిరిజనేతర్లకు కొమ్ము కాస్తూ, గిరిజనులను నేరస్తులుగా ముద్రించటాన్ని ఖండించారు. రికార్డు వెరిఫికేషన్ చేయకుండా ఏకపక్షంగా నిర్ణయాలు చేయడమే కాకుండా ప్రొటెక్షన్ ఆర్డర్లు ఇవ్వటాన్ని తప్పు పట్టారు.ఈ కార్యక్రమంలో జైలువారిగూడెం గ్రామస్తులు సోయం శ్రీనివాస్. ఇరపా అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా పోలీస్ సిబ్బంది సమస్యలపై సంక్షేమ దివాస్



**ప్రజాభూమి,ఏలూరు**

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్‌లో జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ విధుల్లో నిమగ్నమైన పోలీస్ సిబ్బంది, ఏ.ఆర్. సిబ్బంది మరియు హెూంగార్డ్స్‌ల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. వివిధ పోలీస్ స్టేషన్‌లు మరియు విభాగాల నుండి వచ్చిన సిబ్బంది తమ సమస్యలను ఎస్పీతో విన్నవించినారు. ఎస్పీ ప్రతి సమస్యను జాగ్రత్తగా తెలుసుకొని సానుకూలంగా స్పందిస్తూ వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎస్పీ సిబ్బందితో నేరుగా సంభాషించి,వారి సమస్యలను అర్థం చేసుకున్నారు.సిబ్బంది యొక్క అన్ని సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.సదరు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఎస్పీ యొక్క స్పందనతో సిబ్బందికి తమ సమస్యల పట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపుతుందనే నమ్మకం ఏర్పడింది.ఈ సంక్షేమ దివాస్ తో ఏలూరు జిల్లా పోలీస్ శాఖలో సిబ్బంది మరియు అధికారుల మధ్య మరింత సన్నిహిత సంబంధం ఏర్పడింది.

## మస్కట్ బాధితుడిని ఏలూరు జిల్లాకు తీసుకొస్తాం

**శాసనసభ్యులు బాలరాజు**

**ప్రజాభూమి, జీలుగుమిల్లి**




మస్కట్లో బాధపడుతున్న కుటుంబాన్ని ఏలూరు జిల్లాకు తీసుకొస్తానని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు.సోషల్ మీడియా లో మస్కట్ బాధితుడు మద్దాల కృష్ణ , మహేశ్వరి ఆవేదన వీడియో పై ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు.మస్కట్ వెళ్ళి మోసపోయిన బాధితులకు అండగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కుటుంబానికి హామీ ఇచ్చారు.జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం కి చెందిన మద్దాల కృష్ణ ,మహేశ్వరి గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసం పైన ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.ఈ విషయం పై సంబంధిత అధికారులతో మాట్లాడి తొందరలో ఇంటికి చేరుస్తానని అధైర్యపడవద్దని వారికి హామీ ఇచ్చారు. బాధిత కుటుంబంతోపాటు స్థానిక సర్పంచి వనమా రాంబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

### ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కె.రాములు నాయక్.

**ప్రజాభూమి,బుట్టాయగూడెం.**

కోట రామచంద్రపురం, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారిగా కె. రాములు నాయక్ భాధ్యతలు చేపట్టారు. ఐటీడీఏ కార్యాలయం నందు శుక్రవారం బాధ్యతలు చేపట్టిన శ్రీరాములు రాములు నాయక్ కు సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పిఓ రాముల నాయక్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో తహసీల్దారుగా ఐదేళ్ళు పని చేశానని, అనంతరం సెక్షన్ ఆఫీసర్ గా, జిఏడి సీఎం పేషీలో మూడేళ్లు బాధ్యతలునిర్వహించానని, 2020 లో గుంటూరు డిప్యూటీ కలెక్టర్ గా, విజిలెన్స్, సివిల్ సప్లై ఏలూరు డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ఎన్నికల ముందు సమగ్రసర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ గా పనిచేసి, ఈనెల 16వ తేదీన ఐటీడీఏ కోట రామచంద్రపురం ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఐటిడిఏ పరిధిలోని గిరిజన సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.



## గిరిజనాభివృద్ధికి సమిష్టి కృషి.

**ఐటిడిఎ పీవో కె.రాములు నాయుడు**

**ప్రజాభూమి,బుట్టాయగూడెం.**



గిరిజనాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని కోట రామచంద్రపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కె.రాములు నాయక్ అన్నారు. ఐటిడిఎ కార్యాలయంలో శుక్రవారం ప్రాజెక్ట్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజును జీలుగుమిల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరంబుట్టాయగూడెంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులును, క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. అధిక నిధులు కేటాయించి, తోడ్పడవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా టిడిపి రైతు విభాగం ఉపాధ్యక్షుడు ఉండవల్లి సోమసుందరం, జీలుగుమిల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుంకవల్లి సాయి, ఉపాధ్యాయ సంఘ నాయకుడు పాయం పోశయ్య, మన్నెల్లి బాలు, మానికల శ్రీను, సుంకర వెంకటరావు, తదితరులు ఉన్నారు.

## వలస కూలీలకు అవగాహన కల్పించిన సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్.

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం మండలంలోని దేవరాజు గట్టు నుండీ దోర్నాల వెళ్ళే రహదారిపై పరిమితికి మించి ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలకు సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ప్రయాణ భద్రతపై అవగాహన కల్పించారు. ఒక ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులు ప్రయాణిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, బ్రతుకుదెరువు కోసం వెళ్లే కూలీలు జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చమటోర్చి పనిచేస్తే వచ్చే కూలి కంటే ప్రమాదం జరిగాక వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.కాదు కూడదని ఎవరైనా పరిమితికి మించి ఆటోలలో కూలీలను తీసుకెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకోవలసి వస్తుందని ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. దయచేసి కూలీ కోసం వెళ్లే ప్రయాణికులు జాగ్రత్తలు పాటిస్తూ జీవితాన్ని గడపాలని కోరారు. అదేవిధంగా దేవరాజు గట్టు కొండ ప్రక్కన మూల మలుపులో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే ప్రాంతంగా గుర్తించిన సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను జెసిబిల సహాయంతో దగ్గరుండి తొలగించారు. ఈ అవగాహనలో పెద్దారవీడు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మిరప పంటను పరిశీలించిన హెచ్.ఓ రమేష్

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం మండలంలోని తిప్పాయపాలెం నికరంపల్లి గ్రామాల యందు పొలం పిలుస్తోంది కార్యక్రమం హెచ్.ఓ రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మిరప పంటను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. మంచుతో కూడిన తేమ వాతారణం కారణంగా మిరప పంట యందు ప్రస్తుతం రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. తదుపరితిప్పాయపాలెం, నికరంపల్లి గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్నఏ.పీ.యం.ఐ.పీ డి.సి.యం ఓబయ్య మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ద్వారా రాయితీపై డ్రిప్, మరియు స్ప్రింక్లర్లు ఇవ్వడంజరుగుతుందని, రైతులుసద్వినియోగంచేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిప్పాయపాలెం, నికరంపల్లి రైతుసేవాకేంద్రం సిబ్బంది శివశంకర్ నాయక్, గణేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి పది లక్షలు ఆర్థిక సాయం ప్రకటించాలి

**కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా బాలనాగయ్య డిమాండ్**

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం మృతుల కుటుంబాలకు 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం, రెండు ఎకరాల భూమిని కేటాయించి, ప్రభుత్వం ఆదుకోవలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా బాల నాగయ్య డిమాండ్ చేశారులి. .... గురువారం తెల్లవారుజామున బెస్తరపేట మండలంలో కలగోట్ల గ్రామం దగ్గర జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందినటువంటి మల్లాపురం శ్రీను, మొండెం కాశయ్యలు అక్కడికక్కడే అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. వారి మృతదేయాల శుక్రవారం భూపతి పల్లి గ్రామంలో సందర్శించడం జరిగినది. రోజు కుటుంబాలను పోషించే అందుకోసం బేస్తవారిపేట మండలానికి కూలి పని కోసం వెళ్లే సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. వారు చనిపోవడం వలన వారి కుటుంబాలు వీధిన పడ్డాయి. ప్రభుత్వము జోక్యం చేసుకొని, వ్యవసాయ కూలీలకు ప్రత్యేకంగా వారి కుటుంబాలను ఆదుకోవాలని, చనిపోయిన రెండు కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేసి, రెండు ఎకరాల చొప్పున భూమిని కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది. వారితోపాటు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న మల్లాపురం సుబ్బయ్య, మల్లాపురం బాలయ్య, మొండెం నాగేశ్వరరావు కుటుంబాలకను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది.

## బీసీ భవన్ లో శ్రీకృష్ణదేవరాయలు జయంతి కార్యక్రమం

**ప్రజాభూమి మార్కాపురం**

తెలుగుజాతిమరువనిమహనీయుడుదేశభాషలందుతెలుగులెస్స.అనిపలికినశ్రీకృష్ణదేవరాయల.యెుక్కజయంతికార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం మార్కాపురం బీసీ భవన్లో నిర్వహించడం జరిగింది.15వ శతాబ్దంలో మార్కాపురంప్రాంతాన్ని సందర్శించిన శ్రీకృష్ణదేవరాయల వారు చెన్నకేశవ ఆలయంలోని మధ్యరంగం మండపాన్ని నిర్మించడంతోపాటు వేణుగోపాల స్వామికిఆండాలమ్మకులక్ష్మీనరసింహస్వామికి రంగనాయక స్వామి వార్లకు ఉప ఆలయాలను కూడా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో నిర్మించినటువంటి విషయాన్ని ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ తెలిపారు.చరిత్రకారులు తెలిపిన దాని ప్రకారంగా పై ఆలయాలతో పాటు మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో రామానుజ స్వామి వారి ఆలయం మరియు ఆల్వార్లను కూడా ఏర్పాటు చేశారని తెలియపరిచారు అంతేకాకుండా రాయలవారు ప్రధాన గాలిగోపురం మొదటి అంతస్తును కూడా నిర్మించారని కోనేరు నిర్మాణం కూడా వారి చేతుల మీద జరిగిందని కోనేటికి నాలుగు వైపులా నాలుగు ఆంజనేయ స్వాముల ఆలయాలను కూడా ఏర్పాటు చేశారని వేణుగోపాల స్వామి వారి ఆలయాన్ని కూడా కోనేటి వద్దని ఏర్పాటు చేశారని దక్షిణం వైపున ఉన్నటువంటి ఆంజనేయస్వామి భారీ కాయడై ఉండి మీసాలు కలిగి ఉంటారని పి ఎల్ పి యాదవ్ తెలిపారు.కోనేటికి నాలుగు వైపులా కూడా నాలుగు ఆంజనేయస్వామి దేవాలయాలు ఏర్పాటు చేయడం వెనక గొప్ప విశేషం ఉందని కూడా చరిత్రకారుల ద్వారా తెలిసిందని ఆయన తెలిపారు అదే విధంగా ఆలయంలో లోపల ఉన్నటువంటి ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా ఉన్న రెండు విజయ స్తూపాలు కూడా వినుకొండ దుపాడు సీమలను గెలిచినప్పుడు రాయల వారు ఏర్పాటు చేశారని ఆయనతెలియజేశారు.వీటితోపాటు నాలుగుమాడవీధుల గుండా లక్ష్మీచెన్నకేశవుని ఊరికింపు కార్యక్రమాలు జరపడం కోసం నాలుగు మండపాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పారువేటకార్యక్రమంనిర్వహించడం కోసం దసరా సంక్రాంతి మండపాలను కూడా ఏర్పాటు చేసినటువంటి ఘనత శ్రీకృష్ణదేవరాలకి దక్కుతుందని పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు..స్వయంగా శ్రీకృష్ణదేవరాయలు తన ఆముక్తమాల్యాదలో తానుయాదవ్ వంశీయుడిననిబహిరంగపరిచారని రాయలవారి యొక్క కీర్తి ప్రతిష్టలు యావత్తు యాదవ వంశానికి ఎంతో గొప్పతనాన్ని చేకూర్చాయని పి ఎల్ పి యాదవ్ కొనియాడారు.మార్కాపురంలోని ప్రసిద్ధ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో మధ్యరంగం మండపాన్ని, వేణుగోపాలస్వామి ఆండాలమ్మ అమ్మవారు లక్ష్మీనరసింహస్వామి రంగనాయక స్వామి ఉప ఆలయాలను.కూడాశ్రీకృష్ణదేవరాయలు నిర్మించారని చరిత్ర చెబుతోంది అదేవిధంగా రామానుజ స్వామి.వారిఆలయము.ఆలవారులకు కూడా ప్రత్యేకమైనటువంటి ఆలయాలను ఏర్పాటు చేశారు దీనితో పాటు రాయలవారు ప్రధాన గాలిగోపురం మొదటి అంతస్తులు కూడా నిర్మించాలని చరిత్ర చెబుతుంది మార్కాపురం కోనేటిని గాని చెరువును గాని నిర్మించినటువంటి వ్యక్తి శ్రీకృష్ణదేవరాయలని పి ఎల్ పి యాదవ్ కొనియాడారు కోనేటి చుట్టూ నాలుగు ఆంజనేయ స్వామి ఆలయాలు నిర్మించినటువంటి ఘనత కూడా వారికేచెందుతుందని దక్షిణం వైపున ఉన్నటువంటి మీసాల ఆంజనేయ స్వామి భారీ విగ్రహంసూపర్లను.ఆకట్టుకుంటుందని తెలిపారు నాలుగు మాడవీధులను ఏర్పాటు చేసి నాలుగు మండపాలను కూడా ఏర్పాటు చేసినటువంటి చరిత్ర వారికి ఉన్నదని వీటితో పాటు పారువేట సందర్భంగా దసరా మండపాన్ని.సంక్రాంతిమండపాలను కూడా రాయల వారు ఏర్పాటు చేశారని పి ఎల్ పి యాదవ్ తెలిపారు1529లోశ్రీకృష్ణదేవరాయల వారు పరమపదించినట్టుగా చరిత్ర పుస్తకాల ద్వారా తెలుస్తున్నదని కూడా ఆయన తెలిపారు.



బీసీ భవన్ లో నిర్వహించిన శ్రీకృష్ణదేవరాయల వారి యొక్క జన్మదిన వేడుకలలో బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామిగౌడ్,వంకేశ్వరం శ్రీనివాస్, అడక రాజగోపాల్ యాదవ్,గుమ్మా.రాజగోపాల్యాదవ్,బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ , పిన్నిక చక్రపాణి యాదవ్, బత్తుల అల్లూరి యాదవ్,తాళ్ళ అల్లూరి యాదవ్,బుర్రి బుల్లెట్ శ్రీను యాదవ్ ఒబినబోయిన లక్ష్మీ నారాయన యాదవ్,బాల యాదవ్ పృథ్వీ యాదవ్ ,రాంబాబు ముదిరాజ్ ,నాగం రామకృష్ణ యాదవ్ వెంకటేష్ యాదవ్ అల్లం శ్రీనివాస్యాదవ్పాల్గొన్నారు.

## పర్వతాహరోహకుడు రామావత్ చిన్నికృష్ణకు ఎంపి కేశినేని శివనాథ్ అండ

**ప్రజాభూమి,విజయవాడ**

గత ప్రభుత్వం తనకి ప్రకటించిన ఆర్థిక సాయం అందించకుండా నిర్లక్ష్యం వహించిందని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ ఆర్థిక సాయం ఇప్పించి ప్రోత్సహించాలని పర్వతాహరోహకుడు రామావత్ చిన్నికృష్ణ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ను కోరారు. గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం రామావత్ చిన్నికృష్ణ ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసి గత ప్రభుత్వంలో తనకి జరిగిన అన్యాయం వివరించారు. అనంతపురం జిల్లా పామిడి మండలం పాళ్యం తండాకు చెందిన రామావత్ చిన్ని కృష్ణ నాయక్ ఇప్పటి వరకు హిమాలయ పర్వత ప్రాంతంలో రేనాక్ పర్వతాన్ని, జమ్ముకాశ్మీర్ లో బైసరన్ పర్వతాన్ని, 2018లో దక్షిణాఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని, రష్యా లోని ఎల్బరస్ పర్వతాన్ని అధిరోహించినట్లు ఎంపి కేశినేని శివనాథ్ కి తెలిపారు. అలాగే హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ , మల్టీ టాలెంటెడ్ స్పోర్ట్స్ పర్సన్ అవార్డ్ సాధించిన రామావత్ చిన్ని కృష్ణను ఎంపి కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా అభినందించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టి కి ఈ సమస్య ను తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని చెప్పటంతో పాటు అన్ని విధాలుగా అండగా నిలుస్తానని ఎంపి కేశినేని శివనాథ్ భరోసా ఇచ్చారు.

# గణతంత్ర వేడుకలకు ప్రతిష్ట ఏర్పాట్లు...!జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్.




ప్రజాభూమి, రామచంద్రపురం.

76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈనెల 26 వ తేదీన స్థానిక జి.ఎం.సీ బాలయోగి స్టేడియం నందు ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు పటిష్టం గావించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి అధికారులతో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సన్నద్ధతపై ముందస్తు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మినిట్ టు మినిట్ కార్యక్రమాన్ని సిద్ధం చేయాలని జాతీయ జెండా ఆవిష్కరణ, పోలీస్ కవాతు, గౌరవ వందన స్వీకరణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శాంతి భద్రతలు పరిరక్షణ ఏర్పాట్లను పోలీసు విభాగం చేపట్టాలన్నారు. ప్రధాన వేదిక వద్ద ప్రజా ప్రతినిధులు అధికారులు మీడియాకు సిట్టింగ్ ఏర్పాట్లు ప్రోటోకాల్ నిబంధనలకు అనుగుణంగా రూపొందించి పాల్గొనేందుకు విచ్చేసే ప్రజా ప్రతినిధులకు స్వాతంత్ర్య సమరయోధులకు ప్రత్యేక సీట్లను కేటాయిస్తూ ప్రోటోకాల్ పాటించి అతిథి మర్యాదలు చేపట్టాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని స్థానిక ఆర్డిఓ ను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తమ రిక్వైర్మెంట్లను స్థానిక ఆర్డిఓకు సమర్పించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు సుమారుగా 15 తాత్కాలిక మరుగుదొడ్లను కోనసీమ క్రీడోత్సవాలు, గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ కొరకు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ త్రాగునీరు మరియు పారిశుద్ధ్య ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తు కార్యాచరణను రూపొందించుకొని ఆ ప్రకారం ఆచరించాలన్నారు. ట్రాన్స్కో అధికారులు నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను కొనసాగించాలన్నారు. అగ్నిమాపక విపత్తుల స్పందన విభాగం వారు ముందస్తు జాగ్రత్త చర్యలను పాటించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారు మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి సాంస్కృతి కార్యక్రమాలు, ఎన్.సి.సి కార్యక్రమాలు కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. డిఐపిఆర్ఓ సిపిఓ సహకారంతో జిల్లాలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదికలను సిపిఓ ద్వారా సమీకరించుకుని ముఖ్య అతిథుల ప్రసంగాన్ని రూపొందించాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ,జిల్లా చేనేత జౌళి శాఖ, జిల్లా పంచాయతీ రాజ్ మరియు జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంయుక్తంగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ 104 సంచార వైద్య సేవలు 108 అత్యవసర వైద్య సేవలు, విభాగానికి సంబంధించి ఇటీవల కాలంలో చేపట్టిన ఆయా శాఖల ప్రగతిని ప్రతిబింబించే రీతిలో శకటాలను రూపొందించి పోటీలు నిర్వహణకు సిద్ధం చేయాలన్నారు. ప్రతి శాఖలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన ఐదుగురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు ఇచ్చే విధంగా జిల్లాస్థాయి అధికారులు జాబితాలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ ప్రసాద్, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి కె.మాధవి, సిపిఓ వెంకటేశ్వర్లు జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, డ్వామా పిడి మధుసూదన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర, మున్సిపల్ కమిషనర్ రాజు, డి ఐ పి ఆర్ ఓ కె.లక్ష్మీనారాయణ వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత జిల్లగా కోనసీమ....!

జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్.

ప్రజాభూమి, రామచంద్రపురం




ప్రతి నెల మూడో పెళ్ళి భాగం గాఅత్యంత పరిశుభ్రత జిల్లా గా కోనసీమ జిల్లాను తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులు ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్య క్రమం పై నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి విధి విధానాలు పట్ల జిల్లా స్థాయి అధికారులకు ఆయన సూచనలు ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా చెత్తాచెదారాలు ఎక్కడు న్నాయో గుర్తించి డంపింగ్ యార్డ్ కు తరలింపుకు చర్యలు గైకొనాలని గ్రామాలలో డ్రైనేజీలలో పూడిక తీతలు లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చర్యలు చేపట్టాలని సూచించారు ఈనెల 18 న ఎమ్మెల్యేల భాగస్వామ్యంతో కార్య క్రమాలను నిర్వహిం చాలని ఆదేశించారు. స్వచ్ఛంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్ర మంలో కమ్యూ నిటీ మరుగుదొడ్లు నిర్మాణానికి ఆస్కారం ఉందని ప్రతి కార్యాల యం స్టేడియం వసతి గృహాలలో మార్కెట్ యార్డులలో రైతు బజార్లలో వసతి గృహాలు పాఠశాలలో మరుగుదొడ్లు అవసరం ఉన్న యెడల ఆ యొక్క వివరాలను క్రోడీకరించి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ కార్యాలయానికి సమర్పించిన యెడల అంచనాలను రూపొందిస్తారని ఆయన తెలిపారు. మండల డివిజన్ వారీగా ప్రతిపాదనలు రూ పొందించాలని ఆదేశించారు ఎంపీడీ వోలు పంచాయతీ అధికారులు సమన్వ యంతో ప్రత్యేక అధికారులు పరి శుభ్రత అంశాల పట్ల మరియు గార్బేజ్ క్లీనింగ్ ఓవర్ హెడ్ ట్యాంకులు క్లీనింగ్ అంశాలలో ప్రత్యేక దృష్టి పెట్టి కార్యక్రమ ఆశయ సాధనకు పాటు పడాలన్నారు.నెల నెల ఒక ఇతివృత్తంతో 12 మాసాలకు 12 ఇతి వృత్తాలతో కార్య క్రమాలు నిర్వహించాలన్నారు. ఒక ఉద్యమంలా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని సూచిం చారు. అమృత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో రెండు చెరువులను అభివృద్ధి పరచాలని ఆదేశించారు నెలలో మూడవ శనివారం స్వచ్ఛత కోసం అంకితం కావాలని ముఖ్య మంత్రి పిలుపు మేరకు ఇకపై ప్రతి మూడో శనివారం “స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్” కార్య క్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహిం చేందుకు చర్యలు చే పట్టాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అందరూ భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన మార్గ దర్శకాలను ఇప్పటికే జారీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని అధికారులం దరూ అంకిత భావంతోనిర్వహించాలన్నారు పర్యావరణ పరిరక్షణ అంశంలో కమ్యునిటీ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతా వరణాన్ని కల్పించడం, ప్రయోజనాలను మెరు గుప రుస్తూ పిల్లలు, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడమనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. మార్గదర్శకాలకు అనుగు ణంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేం దుకు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలను ప్రజాప్రతి నిధులు, అన్ని వర్గాల ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేయాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమ నిర్వహణలో పంచాయి తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పురపాలక, పట్టణా భివృద్ధి శాఖ కీలక భూమిక పోషిం చాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో సలీం భాష డిపిఓ శాంతిలక్ష్మి డ్వామా పీడీ మధుసూదన్, డి ఎస్ డి ఓ సురేష్ కుమార్ డ్రైనేజీ డివిజనల్ ఇంజనీర్ ఎం వి వి కిషోర్,ఆర్డబ్ల్యూ ఎస్ఎస్సి కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్సీ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగంపై క్విజ్ పోటీలు.



జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాష.

ప్రజాభూమి ,రామచంద్రపురం.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 25 వ తేదీ శనివారం భారత రాజ్యాంగంపై క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష శుక్రవారం పేర్కొన్నా రు .డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 76 వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 9, 10 తరగతి విద్యార్థుల కోసం భారత రాజ్యాంగం అనే అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగు తుందన్నారు ఈ పోటీ టీమ్ ఆధారంగా నిర్వ హించబడుతుందన్నారు. - ప్రతి టీమ్లో ముగ్గురు సభ్యులు ఉండవలసి ఉంటుందని. సభ్యులు 9వ మరియు 10వ తరగతులకు చెందిన విద్యార్థులే అయి ఉండాలన్నారు .పోటీ జనవరి 25 వ తేదీన స్థానిక కలెక్టరేట్లో గోదావరి భవన్లో నిర్వహించ బడుతుందని తెలిపారు.ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించి, తుది జట్లకు ఫైనల్ పరీక్షలు నిర్వహించబ డతాయని చెప్పారు.విజేత జట్లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జనవరి 26 న రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో బహుమ తులు ప్రదానం చేయబడతాయని అన్నారు. మరిన్ని పూర్తి వివరాల కొరకు-కె.ఎస్.వి. కృష్ణారెడ్డి 9492146689 ,ప్రక్కి వీర బ్రహ్మానందం 9949536081 -డాక్టర్ ఎస్.కె. సలీం భాష జిల్లా విద్యా శాఖాధికారి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వారిని సంప్రదించాలని పేర్కొన్నారు.

## హరిదాసుని సన్మానించిన మర్రిపాక గ్రామస్తులు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట: మండలంలోని మర్రిపాక గ్రామస్తులు శుక్రవారం హరిదాసుని సన్మానించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని ధనుర్మాసం నెల రోజులు భద్రాచలం సమీపంలోని నాసరం గ్రామానికి చెందిన హరిదాసు కుటుంబీకులు రామనామ సంకీర్తనలతో తిరిగారు. ఆఖరిరోజున ప్రతి ఇంటికీ వెళితే బియ్యం, కూరగాయలు, ఇతర కానుకలు ఇస్తారు. ఇలా గ్రామంలోని వారు కానుకలు అందించి పండ్లు, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మా తాతయ్య, తరువాత మా నాన్న రామనామ సంకీర్తనలు పాడుతూ తిరగడం జరిగిందన్నారు. అలాగే ఇప్పుడు నేను గ్రామంలో తిరగడం జరుగుతుందన్నారు. ఐతే నేను పోలీసు ఉద్యోగం చేయడం జరుగుతుందని నెలరోజులు సెలవు పెట్టి గ్రామంలో హరిదాసుగా రామనామాలు పాడటం జరుగుతుందన్నారు. మా తాతల కాలం నుండి వచ్చిన ఈ ఆచారాన్ని నేను పాటిస్తున్నానని, ధనుర్మాసం లో రామనామ జపం చేయకుంటే గ్రామానికి అరిష్టాలు రావడంతో పాటు, మా కుటుంబంలోనూ చిక్కులు ఎదురౌతాయన్నారు. అందుకే ప్రతి ఏడాది ఇక్కడ రామనామ జపం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంపిటిసి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ వ్యవస్థీకరణ పై ఈనెల 21 తేది న ప్రాంతీయ కార్యశాలను నిర్వహిస్తున్నాం

తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ల పునర్ వ్యవస్థీకరణపై జనవరి 21న రాజమహేంద్రవరం లో ప్రాంతీయ కార్యశాల ను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్ సమావేశ ఏర్పాట్ల పై కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి సూచనలు జారీ చేస్తూ, ప్రాంతీయ సదస్సు ను పూర్తి స్థాయిలో విజయవంతం చేయడంలో భాగంగా జనవరి 21 న కళాకేంద్రం లో నిర్వహించనున్న వర్క్ షాప్ (కార్యశాల)కు తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ జిల్లా, డా బి ఆర్ అంబేద్కర్ జిల్లా, రంపచోడవరం రెవిన్యూ డివిజన్ నాలుగు జిల్లాల నుంచి జిల్లా పాఠశాల విద్యాధికారి, సుమారు 25 అసెంబ్లీ నియోజక వర్గాలు క్లస్టర్ ఏరియాలో అన్ని క్షేత్రస్థాయి కార్యదర్శుల మండల పాఠశాల విద్యాధికారులు 1 మరియు 2 , అన్ని రంగాల కార్యదర్శులు పాల్గొననున్న దృష్ట్యా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్య అతిథి గా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విజయ్ రామ రాజు తోపాటు రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు. గ్రూప్ డిస్కషన్ కోసం జిల్లాల వారీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. కార్యశాల అనంతరం గ్రూప్ డిస్కషన్స్ నిర్వహించి సూచనలను సలహాలను స్వీకరించడం జరుగుతుందని పాఠశాల విద్య ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ జి . నాగమణి తెలియ చేశారు. మొత్తం ఈ ప్రాంతీయ సదస్సు కు 343 క్లస్టర్ ఏరియాలో ఉన్న ప్రధానోపాధ్యాయులు, ఎమ్ ఈ వో లు, డిప్యూటి విద్యా అధికారులు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లు , క్లస్టర్ ఏరియాలో ఉన్న ఇంటర్మీడియట్, వొకేషనల్ కళాశాల ప్రధానోపాధ్యాయులు తదితరులకు ప్రాతినిధ్యం వహిస్తున్న 900 మంది పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

## జనవరి 20 నుంచి 22 వరకు ఉరుష్ గందోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి పెద్దాపురం



పాత పెద్దాపురంలో ఉరుసు గంధోత్సవం జనవరి 20 నుంచి 22 వరకు ఘనంగా నిర్వహిస్తామని దర్గా కమిటీ అధ్యక్షులు ఎండీ లాయక్ ఆలీ శుక్రవారం తెలిపారు. ఆయన స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ జనవరి 20 తేది న ముస్లీం అంజుమన్ వ్యవస్థాపకుడు ఎం. ఏ సత్తార్ ఇంటి నుంచి గంధం ఊరేగింపుగా బయలుదేరి దర్గాకు చేరుకుంటుందన్నారు . అదే రోజు రాత్రి 7 గంటలకు హైదరాబాదు వారిచే ప్రత్యేకంగా తయారు చేసిన పచ్చటి వస్త్రాన్ని అలంకరించి ఖురాన్ పఠనంతో గంధాన్ని పూస్తారని చెప్పారు.

## వికాస ఆధ్వర్యంలో ఈనెల 20 తేది న కాకినాడ కలెక్టరేట్లో జాబ్ మేళా.

వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ లచ్చారావ్

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ.

వికాసా ఆధ్వర్యంలో ఈనెల 20 వ తేదీ సోమవారం కాకినాడ జిల్లా కలెక్టరేట్ వికాస కార్యాలయం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాసా పిడి లచ్చారావు తెలియజేశారు. ఈ సందర్భంగా వికాస ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాబ్మేళాలో కొన్ని ప్రముఖ కంపెనీలైన మహింద్రా ట్రాక్టర్స్లో సేల్స్ ఎగ్జిక్యూటివ్, సూపర్వైజర్, మెకానిక్ హెల్పర్, హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ రిలేషన్షిప్ మేనేజర్, ముత్తూట్ ఫైనాన్స్లో ట్రైనీ అసోసియేట్, ఐసాన్ ఎక్స్ పీరియన్సెస్ కంపెనీలో టెలిసేల్స్ ఎగ్జిక్యూటివ్, ఇండో ఎం.ఐ.ఎం, హ్యూందాయ్ మోబీస్, పానాసోనిక్ అండ్ ఇసుజు మోటార్స్ కంపెనీల్లో టెక్నిషియన్




ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. అలాగే డి.యు.జి.కె.వై స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం కల్పించనున్నారు.పై ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమో, డిగ్రీ అండ్ బి.టెక్ ఉత్తీర్ణులైన 35 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు 12,000 రూపాయలు నుండి 20,000 రూపాయలు వరకు జీతం ఇన్సెంటివ్స్, భోజనం, వసతి అండ్ రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది.ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 20వ తేదీ సోమవారం వికాస కార్యాలయం కలెక్టరేట్, ఉదయం 9 గం.ఎలకు సర్టిఫికెట్స్ జెరాక్సుతో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు 7 7 9 9 3 7 6 1 1 1 , www.vikasajobs.com తెలియజేశారు

## రెవిన్యూ సేవలు అందించే క్రమంలో జవాబుదారీతనం కలిగి ఉండేలా చూసుకోవాలి

తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజాభూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం




జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెవిన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఆర్వో టి సీతారామ మూర్తి, కలక్టరేట్ ఏ వో ఎమ్ డి. ఆలీ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం లో భాగంగా ఎక్కువ మొత్తంలో రెవిన్యూ పరమైన అంశాలపై అర్జీలను స్వీకరించడం, పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాల్సింది ఉందన్నారు. వీటిలో ఎక్కువగా ఐదు కేటగురిలకి చెందిన అర్జీలు ఉన్నాయని వాటిలో మ్యుటేషన్లపై రెవెన్యూ ఫిర్యాదులు : 1079 , రెవెన్యూ రికార్డులలో నమోదుల ఆదాయ సవరణ-879 , ఎస్ ఎల్ ఏ సర్టిఫికేట్లు (రెవెన్యూ) 835, ఆర్ వో ఆర్ డేటాలో దిద్దుబాట్ల కోసం రెవెన్యూ అభ్యర్థన - 334 , రెవెన్యూ ఉద్యోగుల సేవా సమస్యలు ఇంక్రిమెంట్ల మంజూరు/ప్రమోషన్ కోసం అభ్యర్థన/మెడికల్ రీయింబర్స్మెంట్ మంజూరు కోసం అభ్యర్థన - 319 ఉన్నాయని పేర్కొన్నారు. పలు అర్జీలు పరిష్కరం కొరకు తిరిగి తెరవడం జరిగిందని వాటిలో రెవెన్యూ రికార్డులలో రెవెన్యూ సవరణల నమోదులు-15 , ఉద్యోగులపై ఫిర్యాదుదారులు - 12 , సర్టిఫికెట్ల జారీ జాప్యం 7 ,సేకరించిన భూమికి పరిహారం చెల్లించకపోవడం-8 భూసేకరణపై చర్య -7 ఉన్నాయన్నారు. రెవిన్యూ డివిజన్ అధికారి ప్రతి రోజు కనీసం ఒకసారైనా తహసిల్దార్ వారీగా అర్జీల పరిష్కారం కోసం చేపడుతున్న చర్యలు పై సమీక్ష నిర్వహించాలన్నారు. సీఎంవో , మంత్రులు, రాష్ట్ర స్థాయి లో వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార విధానం లో రెవెన్యు అధికారులు పాత్ర కీలకం అన్నారు.జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, సమస్య పరిష్కారం కోసం వొచ్చే వారిలో ఎక్కువ మంది పెద్ద వారు రావడం జరుగుతుందని, వారితో ఆప్యాయత తో కూడి వ్యవహరించడం వల్ల సమస్య తీవ్రత తగ్గడం తో పాటు పరిపాలన యంత్రాగం పై గౌరవం కలిగే అవకాశం ఉంటుందన్నారు. సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం కల్పించడం లో క్షేత్ర స్థాయిలో తహసీల్దార్లు వ్యవహరించే తీరు ముఖ్యం అన్నారు. ఆర్డీవో అధ్వర్యంలో మండల వారీగా ఫిర్యాదులు పరిష్కార విధానం పై ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.ఈ సమావేశం లో జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్ , రాణి సుస్మిత, ఏవో ఆలీ, తహశీల్దార్లు, కలక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## విధులకు టోకరా కొడుతున్న సచివాలయ ఉద్యోగులు

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ నగరంలో సచివాలయాల పై అధికారుల పర్యవేక్షణ శూన్యంగా కనిపిస్తుంది. ఈ నగరం లో సచివాలయాలలో ఉన్న పని దొంగలకు వత్తాసు పలుకుతున్నరాని ప్రజల ఆరోపిస్తున్నారు.కొందరు అధికారులు స్మార్ట్ సిటీ నగరంలో గత కమిషనర్ స్వప్నిల్ దినకర్ ఉన్న కాలంలో పై నుండి క్రింది స్థాయి వరకు సమయ పాలనపై పట్టణ పరిశుభ్రత, అర్జీ దార్లపై సమస్యల పరిష్కారం పై సచివాలయం ఉద్యోగులు వ్యవహరించాల్సిన తీరుపై జాగర్తగా పర్యవేక్షించేవారు. అప్పుడంతా కాస్త సచివాలయం సిబ్బంది పనిచేసేవారని ఇప్పుడు అయితే అటువంటి వాటిని ఇప్పటి అధికారులు తమ కేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో అది అలుసుగా తీసుకొని కొంతమంది మినహా చాలా మంది సచివాలయం ఉద్యోగులు తమ ఇష్టానుసారంగా విధులకు గైజారవుతున్నారని ఆరోపణలు నగరం లోని ప్రజలు గుసగుసలు ఆడుతున్నారు . ఇంకా మరెంత వింత ఏమిటంటే ఎటువంటి ఆమోదం లేకుండా గత కొన్ని నెలలుగా విధులకు హాజరు కాని కొంత మందికి నోటీసులు మాత్రం ఇచ్చి వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారిచ్చే ముడుపులకి ఆశపడి వారు నిర్వహించ వలసిన విధులని ఇతరులకు అప్పజెప్పి తమ చేతులు దులుపు కుంటున్నారు. ఇప్పటికే నోటీసులు పంపినప్పటికీ అవతల వారి నుండి ఎటువంటి సమాధానం లేదు. పర్యవేక్షించాల్సిన ఈ అధికారులకు ముడుపులు అందడంతో తమకు ఏమీ పట్టనట్టుగా కళ్ళు ఉన్న కబోధి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కనీసం వారిపై చర్యలు తీసుకోలేని పరిస్థితిలో ఈ అధికారులు ఉన్నారు.సర్వే పేరుతో కొంతమంది, మరి కొంతమంది అటెండెన్స్ వేసి విధులకు హాజరుకాని వాళ్ళు, ఇంకొంత మంది మరింత తెలివైన వాళ్ళు తమ సెక్షన్ అధికారులు రమ్మనారన్న పేరుతో ప్రతి రోజు విధులకి గైర్హాజరు అవ్వడం. ఈ విషయాలు కార్పొరేషన్ అధికారులకు తెలియకపోవడం , వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది.చాలామంది సచివాలయ ఉద్యోగుల తీరు పై స్థానిక ప్రజలు అసహనం వెళ్లగక్కుతున్నారు. విధులను నిర్వహించాల్సిన వీరు విధులు సైతం మిగతా సచివాలయ ఉద్యోగులపై పడడంతో గగ్గోలు పెడుతున్న మిగతా ఉద్యోగులు ఆరోపిస్తున్నారు . కొన్ని సచివాలయంలో అధిక పని భారంతో పనిచేస్తున్న ఉద్యోగులు ఎవరికి చెప్పినా పై అధికారులు పట్టించుకోక, తిరిగి వారిపైనే చిర్రు బుర్రులు ఆడటం గమనార్హం. అటు రెవిన్యూ,టౌన్ ప్లానింగ్, శానిటేషన్, మెప్మా లలో అధికారులకు ఈ గైర్హాజరు విషయం తెలిసినప్పటికీ వారికి దన్నుగా నిలబడటం, ఇటువంటి వారిపై ఉన్నత అధికారుల వద్ద ఉండే మంది మార్బలం ఉన్నవారు తప్పుడు సమాచారం ఇచ్చి పనిచేసే వారినే ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి. గ్రామ వార్డు సచివాలయాలు మొక్కుబడి గా నడుస్తున్నాయి. వాటిలో పనిచేసే సిబ్బంది తీరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అప్పటి ప్రభుత్వం వార్డు సచివాలయంలో అడ్మిన్ సెక్రటరీల పర్యవేక్షణలోహెల్త్, ప్లానింగ్, రెవిన్యూ, అమెనిటీస్, సంక్షేమం, డాటా, శానిటేషన్, మహిళా పోలీసు పలు శాఖలకి సమన్వయం గా సిబ్బందిని నియమించారు అయితే ఇప్పుడు ఈ సిబ్బంది పనితీరు అంతా గందరగోళంగానే ఉంది. ఇందులో పనిచేసే ఉద్యోగులు ఎక్కడ ఎప్పుడు ఎక్కడ ఉంటున్నారు ఆఫీస్ లో ఎలానూ కనపడడం లేదు ఇంటిలోన లేదా ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగులుగా ఉంటున్నారా అనే విషయం తెలియని పరిస్థితి...కానీ ఇక్కడ విచిత్రమైన పరిస్థితి ఏమిటంటే ఇదే కార్పొరేషన్ అధికారులు అప్పట్లో ముడుపులు దండుకోవడం కోసం ప్రతి సచివాలయం లో రెండేసి సి. సి కెమెరా లు పెట్టడం, కార్పొరేషన్ ప్రత్యక్ష పర్యవేక్షణ లో ఈ సి.సి కెమెరాలు పరిశీలించడానికి కొంతమంది ఉద్యోగులను నియమించడం ఎందుకు జరిగింది. ఖర్చుపెట్టిన/ఖర్చుపెడుతున్న లక్షలాది రూపాయలు అంతా వృధా ఖర్చేనా ? బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న ఉద్యోగులపై చర్య తీసుకోకుండా పై స్థాయి అధికారులను ఏ శక్తీ ఆపుతుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి సచివాలయ ఉద్యోగుల పనితీరు పర్యవేక్షించక పోతే రానున్న రోజుల్లో ఎన్నో సమస్యలు తలెత్తుతాయని పలువురు ప్రజా ప్రతినిధులు వాపోతున్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి.....

భద్రత మాసోత్సవాలు సందర్భంగా

డిటిసి కే. శ్రీధర్ పిలుపు.

ప్రజా భూమి ప్రతినిధికాకినాడ

హెల్మెట్ ధరించి తమ అమూల్యమైన ప్రాణాలు కాపాడుకోవాలని కాకినాడ జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ ఉప శాఖాధికారి కె శ్రీధర్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక ఆర్టీవో ఆఫీసులో వివిధ ఆటో సంఘాల, ఇతర వాహనాల సంఘాల నాయకులతో రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులు సమావేశం అయ్యారు ఈ సందర్భంగా డిటిసి మాట్లాడుతూ 2024 లో రోడ్ ప్రమాదృశ్య 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని వారిలో చాలా మంది ధరించకపోవడం ముఖ్య కారణం అని తెలిపారు అలాగే వాహనదారులు రావణా గార్లు తమ ప్రయాణం సుగమముగా జరిగే విధముగా అన్ని ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు నాలుగు చక్రాల వాహన డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్టు ధరించాలని అలాగే ద్విచక్ర వాహదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని కోరారు ప్రభుత్వం ఎన్ని రకాలు చర్యలు తీసుకుంటున్న సరే వీరు సరైన డ్రైవింగ్ రక్షణ చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వెలిబుచ్చారు అలాగే ఆటోలో ముగ్గురు కన్నా ఎక్కువ మందిని తీసుకెళ్లకూడదని స్కూల్ ఆటోలు ఆరుగురు విద్యార్థులు మించి ఎక్కించుకోకూడదని తెలిపారు ప్రయాణ రక్షణ చర్యలు తీసుకొని వాహదారులపై ప్రభుత్వ ఆదేశాలను దృష్టిలో పెట్టుకుని తగిన కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే హిట్ అండ్ డ్రైవ్ కేసుల్లో మరణించిన వారికి ప్రభుత్వం నియమ నిబంధనలు ప్రకారము ఎప్పటికీ చాలామందికి ఆర్థిక సహాయం ఆర్థిక సహాయం అందించామని గుర్తుచేశారు . వాహదారులు డ్రైవర్లు ఇతరులు తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు.

# జిల్లాలో ప్రతినెల మూడో శనివారం “స్వచ్ఛ ఆంధ్ర–స్వేచ్ఛ దివాస్”

**కార్యక్రమం ప్రణాళిక ప్రకారం చేపట్టాలి..**
**“న్యూ ఇయర్–క్లీన్ స్టార్ట్” అనే ప్రత్యేక అంశంతో ఈ జనవరి నెల స్వచ్ఛ కార్యక్రమాలు అమలు..**
**–స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వామ్యులు చేసి స్వచ్ఛత ప్రాధాన్యతపై విస్తృత ప్రచారం కల్పించాలి..**
**–క్షేత్రస్థాయి అధికారులకు ఈ దేశాన్ని దేశం చేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.**

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ




రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం జిల్లాలో ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర–స్వేచ్ఛ దివాస్ కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వేచ్ఛ దివాస్ కార్యక్రమం అమలుపై శుక్రవారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ కమిషనర్ భావన తో కలిసి అన్ని మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. స్వచ్ఛ కాకినాడ జిల్లా రూపొందించడంలో తీసుకోవాల్సిన చర్యలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకు ఒక అంశాన్ని ఎంచుకుని ఈ స్వచ్ఛ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. “న్యూ ఇయర్–క్లీన్ స్టార్ట్” అనే ప్రత్యేక అంశంతో ఈ జనవరి నెల స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చెత్త కుప్పలు తొలగింపు, మురికి కాలువలు ప్రక్షాళన, ప్రజా మరుగుదొడ్లు శుభ్రం చేయడం, ప్రధాన రహదారుల, కూడలి ప్రదేశాల్లోని శుభ్రం చేయడం ఇతర పారిశుధ్య కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ర్యాలీలు, ప్రతిజ్ఞలు చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర –స్వేచ్ఛ దివాస్ కార్యక్రమం ద్వారా స్వచ్ఛత ప్రాధాన్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలను భాగస్వామ్యులను చేయాలని ఆయన తెలిపారు. ఈ స్వచ్ఛత కార్యక్రమం ద్వారా నూరు శాతం అశుభ్రమైన ప్రాంతాలు శుభ్రం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే ఈ స్వేచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయ ఆవరణం, ఇతర ప్రదేశాలను శుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేడ్పీ సీఈవోవీ.వీ.వీ.ఎస్.లక్ష్మణరావు, డీపీవో వి రవికుమార్, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ భారతి, ఎం హెచ్వో డా.ఎం.పృధ్వీచరణ్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాల రూపొందించాలి**
**స్థానిక ప్రజా ప్రతినిధులు సమక్షంలో నిర్వహించాలి**
**– జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జనవరి 18 నుంచి చేపట్టనున్న స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కార్యాచరణ ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లాలో స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం అమలు పై మునిసిపల్ పంచాయతి అధికారులకి కలెక్టరు సూచనలను చెయ్యడం జరిగింది. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి నెలా ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్‌గా పాటించాలని నిర్ణయించిన్నట్లు తెలిపారు. థీమ్‌జి జనవరి, 2025 “కొత్త సంవత్సరం–క్లీన్ స్టార్ట్” ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా “దైవభక్తి పక్కన పరిశుభ్రత” నినాదంతో ప్రతి ఒక్కరిని పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు చేసి బహిరంగంగా చెత్తవేసే అలవాటును అరికట్టడంతో పాటు సామూహిక క్లీనింగ్ డ్రైవ్‌ల ద్వారా చెత్త, చెదరం వంటివి తొలగింపు, పరిసరాల శుభ్రపరచడం శిధిలాల తొలగింపు, బహిరంగ ప్రదేశాలు, బస్టాప్‌లు, మొదల్కైన వాటిలో మూసుకుపోయిన కాలువలను డ్రైయిన్‌లలో పూడిక తీత పనులు చేపట్టడం ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కమ్యూనిటీ మరియు పబ్లిక్ టాయిలెట్లను శానిటైజ్ చేయండి వంటి చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతను పాటిస్తానని ప్రతిజ్ఞ తీసుకుని ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలన్నారు. జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర %–%స్వచ్ఛ దివస్‌లో భాగంగా గ్రామ, మండల పంచాయతీ స్థాయి అధికారులు తొలగించిన చెత్త రవాణాకు వాహనాలు అవసరమైన యంత్రాలు దాతల సహకారంతో సమకూర్చుకునేలా కృషి చేయాలన్నారు. అవసరమైతే మండలంలోని ఇతర గ్రామ పంచాయితీలకు చెందిన పారిశుధ్య సిబ్బందిని చెత్త కుప్పల తొలగింపు కోసం వినియోగించు కోవాలన్నారు. మిశ్రమ వ్యర్థాలు కలిగిన చెత్త నుండి ఆ ప్రదేశంలో తడి పొడి చెత్తను వేరు చేసి పెద్ద మొత్తంలో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యర్థ పదార్థాల తో రూపొందించిన ప్రాజెక్టు ప్రదర్శించాలని పేర్కొన్నారు. పారిశుధ్య పని ప్రారంభించే ముందు మరియు పని సమయంలోను చెత్తను తొలగించిన అనంతరం వివిధ కోణాలతో కూడి ఫోటోలు తీసి పిపిటి, డాక్యుమెంటరీ రూపొందించాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు , పాఠశాలలలో, స్కూల్స్ ప్రాంగణాలలో నిర్వహించి పచ్చదనం పరిశుభ్రతలో అధిక ప్రాధాన్యతనిచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి జిల్లా గ్రామ పంచాయితీ అధికారి ఎమ్. నాగలత, ఆర్ ఎమ్ సి డిప్యూటి కమీషనర్ ఎస్ వెంకట రమణ, ఆర్ ఎమ్ సి వైద్య అధికారి వి. వినూత్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్

**కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించి కాకినాడ నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా ఉంచాలని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంపై కమిషనర్ భావన నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. వీధులు, డ్రెయిన్లు, పబ్లిక్ టాయిలెట్లను శుభ్రపరచడం, పార్కుల్లో తుప్పల తొలగింపు, ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రపరచడం వంటి కార్యక్రమాల షెడ్యూల్ ను సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే నగర ప్రజలు కూడా కాకినాడను పరిశుభ్రంగా ఉంచేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే మనోహర్, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్వీచరణ్, టీపీఆర్ఓ శైలజ, మేనేజర్ సత్యనారాయణ, ఆర్ఓ శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 11 మందికి సుమారురూ”34.50లక్షలుఆర్థిక సాయం..!




ప్రజాభూమి,చంద్రగిరి

రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు చంద్రగిరి మండలం, నారావారి పల్లి పర్యటనలో తనను పలు సమస్యలతో కలిసిన అర్జీదారులకు ఆపన్న హస్తం అందించి మరోసారి మానవత్వం చాటుకున్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయడు ౦ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 11 మందికి సుమారు రూ. 34.50 లక్షల ఆర్థిక సాయం చెక్కులను పలువురు అర్జీదారులకు అంచచేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మరియు ఎంఎల్ఏ పులివార్తి మరియు చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, జె.సి. శుభం బన్సల్ తో కలిసి అర్జీదారులకుఅందజేశారు.

లబ్దిదారులవివరాలు:–

1.రామచంద్రాపురం మండలం, సి.రామాపురం గ్రామంకే.లావణ్య,జగదీశ్వర్ రెడ్డి కుమారుడు కె. అశ్విక్ రెడ్డికి 13 నెలలు, వెన్నెముక సమస్య ఉన్నందున అనేక ఆసుపత్రులకు తిరిగి వైద్యం చేయించడానికి చాలా ఖర్చు అయ్యింది. ఆర్థికంగా చాలా ఇబ్బందులుపడ్డామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారావారిపల్లికి వచ్చిన సందర్బంగా మేము




నాని..
౦ఆపన్న హస్తం అందించి తమను ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కృత్ఞతలుతెలిపిన పలువురు అర్జీదారులు..

రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు చంద్రగిరి మండలం, నారావారిపల్లెకి తన స్వంత గ్రామానికి సంక్రాంతికి విచ్చేసిన సమయంలో తనను కలిసిన పలువురు అర్జీదారుల సమస్యలను సావధానంగా విని ఆపన్న హస్తం అందిస్తూ 24 గంటల పని దినాల సమయంలోపు 11 మందికి చంద్రగిరి, రామచంద్రపురం, తిరుపతి రూరల్, పులిచెర్ల దొరవారి సత్రం మండలాలకు చెందిన వారికి సుమారు రూ. 34.50 లక్షల ఆర్థిక సాయం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించి తమ మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. పలువురు అర్జీదారులు ఎంతో మంచి హృదయంతో వారిని ఆదుకున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూకృతజ్ఞతలు తెలిపారు. చెక్కులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

అక్కడికి వెళ్లి మా సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పదించి మాకు సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద 3 లక్షలు మంజూరు చేసారని,2.చంద్రగిరి మండలం ఐతేపల్లి గ్రామానికి చెందిన ఎ. పట్టాభి రెడ్డి పెరాలసిస్ సమస్యతో ఇబ్బంది పడుతున్నానని, నా సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద ఒక లక్ష రూపాయలు మంజూరుచేశారని,


3.చంద్రగిరి మండలం, నారావారి పల్లి గ్రామం నాగరత్నమ్మ భర్త అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు మరియు మా ఇల్లు శిథిలావస్థలో ఉన్నదని ఆర్థిక స్తోమత లేనందున ఇబ్బందులు పడుతున్నామని, ముఖ్యమంత్రి నారావారిపల్లికి వచ్చారని తెలిసి ఆయన దృష్టికితీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించి నా భర్త మందులకు, ఇంటి మరమ్మతులకు సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద రెండు లక్షలు మంజూరుచేసారని, 4చంద్రగిరి మండలం ఎ రంగంపేట గ్రామానికి చెందిన సందీప్ రెడ్డి షుగర్ సమస్య ఉన్నందున కాలు సెప్టిక్ అయ్యి ఆపరేషన్ చేసారు. మందులకు చాల ఖర్చులు అవుతున్నాయి. ఆర్థిక స్తోమత లేక సంపాదించడానికి ఎలాంటి ఆస్కారం లేక చాల ఇబ్బంది పడుతున్నానని, ముఖ్యమంత్రిని నేను కలిసి నా సమస్యను తెలియజేయగా ఆయన తక్షణమే నాకు ఆర్థిక సహాయం క్రింది 3లక్షలు మంజూరుచేశారని,5. ‘ తిరుపతి రూరల్ మండలం,మండలం తిరుచానూరు పంచాయతీ.ఆర్.రాధా కృష్ణయ్య క్యాన్సర్ సమస్యతో భాధ పడుతున్నా. ఆసుపత్రి చికిత్స మరియు మందులకు చాల ఖర్చు అవుతుంది. నా సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద 5లక్షలు మంజూరు చేసారని, 6.చంద్రగిరి మండలం, కందులవారిపల్లి గ్రామానికి చెందినవాసుదేవ



నాయుడుబ్రెయిన్ ట్యూమర్ సర్జరీ చేసియున్నారు. సర్జరీకి చాలా ఖర్చు అయింది. ఆర్థిక పరంగా ఇబ్బందులు పడుతున్నాము. రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసి మా సమస్యను ఆయనకు విన్నవించుకోగా ఆయన తక్షణమే స్పందించి సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద 4 లక్షలు మంజూరు చేసారని, 7.చంద్రగిరి మండలం, పనపాకం పంచాయతీ కందులవారిపల్లి గ్రామంశారద భర్త సుబ్రహ్మణ్యం లివర్ కాన్సర్ తో భాదపడుతున్నారు. రోజూ కూలీ పనులు చేసుకునే పేదవారమైనందున ఆసుపత్రి ఖర్చులకు, మందులకు డబ్బులు సరిపోనందున ముఖ్యమంత్రిని సహాయార్థం ఆయనకు మా సమస్యనుతెలిపితే, వెంటనే స్పందించి సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద మాకు ఆర్థిక సహాయంగా 4 లక్షలు మంజూరు చేసారని,8.చంద్రగిరి మండలం కందులవారిపల్లె గ్రామానికి చెందిన దామోదర్ నాయుడు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నానని ముఖ్యమంత్రిని కలిసి వివరించగా వారు వెంటనే స్పందించి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయంచేశారని,9.చంద్రగిరి మండలం, మామండూరు గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి కుమారుడు గుణశేఖర్ నాయుడుకి ప్రమాదం జరిగి తలకు దెబ్బ తగిలి బ్రెయిన్ సర్జరీ చేసారు. కుమారుడు పూర్తి పడకపైనే ఉండడం వలన ఎలాంటి ఆదాయం లేదు. మాకు వయసు పైబడిందని, కుటుంబ పోషణ, ఆసుపత్రి ఖర్చులు భరించలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని, ముఖ్యమంత్రికితెలపగా ఆయన తక్షణమే స్పందించి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 2 లక్షలు మంజూరు చేసారని,10.

మనోరంజని, చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం, కమ్మపల్లి గ్రామంమనోరంజని గుండె సంబంధిత వ్యాధితో బాదపడుతున్నారని, ఆసుపత్రి ఖర్చులకు, మందులకు ఇబ్బందిగా ఉన్నందు ముఖ్యమంత్రితెలుపగా ఆయన తక్షణమే స్పందించి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.3.5 లక్షలు ఆర్థిక సహాయంఅందించారని,11.

నా పేరు వి. అరుణ, మాది దొరవారి సత్రం మండలం పూల తోట గ్రామం, వి. అరుణ భర్త వి.రమేష్ అనారోగ్యంతో మరణించారు. ఆసుపత్రికి దాదాపు 25లక్షలు ఖర్చు అయిందని, ఆర్థికంగా చాలా చితికిపోయాము. కుటుంబ



పోషణ కూడా చాలా ఇబ్బందిగా ఉన్నదని, ముఖ్యమంత్రి కి తెలియజేయగా వారు వెంటనే స్పందించి మెడికల్ బిల్స్ రీయంబర్స్మెంట్ ద్వారా 5 లక్షలు మంజూరు చేసారనితెలిపారు. లబ్దిపొందిన లబ్ధిదారులందరూమాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకిధన్యవాదాలు తెలిపారు.

# శ్రీశక్తి పీఠాన్ని సందర్శించిన అంబికాదర్బారు బత్తి యాజమాన్యం



ప్రజాభూమి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం రాయల చెరువు వద్ద వెలసిన శ్రీ శక్తి పీఠము ను ప్రముఖ అగరుబత్తి అంబికా దర్బార్ బత్తి ఉత్పాదకులు అంబికా కృష్ణ శుక్రవారం సందర్శించారు. వీరికి పీఠం మేనేజింగ్ సెక్రటరీ శ్రీకాంత్ సాదర స్వాగతం పలికారు, ఆస్థాన పండితులు రమేష్ శర్మ పీఠం విశిష్టత దేవతల గురించి తెలియజేసి వేద ఆశీర్వచనం చేశారు.అనంతరం కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతీ మహాస్వామి, శ్రీ శక్తి పీఠాధీశ్వరి రమ్యానంద భారతీ స్వామిని వారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠ ప్రతినిధులు, అంబికా అగర్బత్తి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పీపుల్ టెక్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ప్రతినిధులు భేటీ

**కర్నూలు జిల్లాఓర్వకల్లులో ఎలక్ట్రిక్ వెహికిల్ పార్క్ ఏర్పాటు**

ప్రజాభూమి,విజయవాడ



‘పర్యావరణహితమైన వాహనాల వినియోగం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలు విరివిగా అందుబాటులోకి రావాలి’ అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పీపుల్ టెక్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రివర్యులతో భేటీ అయ్యారు. ఈ సంస్థ ఓర్వకల్లు దగ్గర 12వందల ఎకరాల్లో ఎలక్ట్రిక్ వెహికిల్ పార్కు నెలకొల్పేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో ఎం.ఓ.యూ. చేసుకొంది. ఇందుకు సంబంధించిన వివరాలను పీపుల్ టెక్ గ్రూప్ సి.ఈ.ఓ. శ్రీ టి.జి.విశ్వప్రసాద్ తెలియచేశారు. ‘వాహన తయారీ, ఆర్. అండ్ డి. కేంద్రాలు, టెస్టింగ్ ట్రాక్స్, ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ ప్రాంతాలాంటివి ఇందులో ఉంటాయి. దేశంలో ఇదే తొలి ప్రైవేట్ ఈ.వి. పార్కు. దీని ద్వారా రూ.13 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయనీ, 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయ’ని వివరించారు.పవన్ కల్యాణ్ స్పందిస్తూ ‘కర్నూలు జిల్లా ఓర్వకల్లు దగ్గర ఎలక్ట్రిక్ వెహికిల్ పార్క్ ఏర్పాటు కానుండటం ఆహ్వానించదగ్గ పరిణామం. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇదొక మైలు రాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకి అనువైన విధానాలు తీసుకొచ్చింది’ అన్నారు. ఉప ముఖ్యమంత్రివర్యులతో సమావేశమైన వారిలో భాస్కర రెడ్డి, రవికిరణ్ ఆకెళ్ళ, బాబ్ డఫ్ఫీ, స్టీవ్ గెర్బర్, వారాల్డ్ రక్రిజెల్ ఉన్నారు.

# సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్‌పై ఎంక్వయిరీ అథారిటీగా ఆర్పీ సిసోడియా



సీఐడీ మాజీ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై విచారణకు అథారిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ అథారిటీ కి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా నేతృత్వం వహించనుండగా, విజిలెన్స్ డీజీ హరీష్ కుమార్ గుప్తాను ప్రెజెంటింగ్ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. సాధ్యమైనంత త్వరగా సునీల్ కుమార్‌పై ఉన్న అభియోగాలపై నివేదిక ఇవ్వాలని అథారిటీని ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి



– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

ప్రజాభూమి, అనంతపురము

ఫిబ్రవరి 13, 14, 15వ తేదీల్లో సేవాఘడ్ లో నిర్వహించే సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఫిబ్రవరి 13, 14, 15వ తేదీలలో గుత్తి మండలం సేవాఘడ్ లో నిర్వహించే సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలపై ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలన్నారు. జయంతి ఉత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 13 నుండి 15వ తేదీ వరకు గుంతకల్లు, గుత్తి రైల్వేస్టేషన్ల నుంచి సేవాఘడ్ కు ప్రత్యేక బస్సులు నడపాలని ఎపిఎస్ఆర్టిసి ఆర్ఎంకు సూచించారు. సేవాఘడ్ పరిసర ప్రాంతాలలో ముందస్తుగా మద్యాన్ని నిషేధించాలని, పోలీసు శాఖతో సమన్వయంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. సేవాఘడ్‌కు వెళ్లే ప్రధాన రహదారి నుండి పొదలను తొలగించడంతో పాటు సేవాఘడ్ కు దిశా నిర్దేశం చేసే బోర్డును ఏర్పాటు చేయాలని, సేవాఘడ్ ఆలయ ప్రాంగణంలో బారికేడింగ్‌ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ సమన్వయంతో చేయాలన్నారు. సేవాఘడ్ ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఫిబ్రవరి 12 లోపు పూర్తి చేయాలని, ఆలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడానికి సేవాఘడ్ వద్ద 3-4 బృందాలను నియమించాలన్నారు. సేవాఘడ్ వద్ద అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయడానికి ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరుగా ఏర్పాటు చేయాలని, జనరేటర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. సేవాఘడ్ వద్ద వచ్చే భక్తులకు త్రాగునీరు, తాత్కాలిక కుళాయిలు, వాటర్ ట్యాంక్‌లను, ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్ల వద్ద పారిశుధ్యం పనులను ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ఈ విషయంలో గుంతకల్లు, గుత్తి మున్సిపల్ కమిషనర్లతో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. బేతపల్లి, నాగసముద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందితో వైద్య శిబిరాలు నిర్వహించాలని, అత్యవసర మందులు, 104, 108 అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారులకు సూచించారు. మార్గనిర్దేశం చేయడానికి, దిశానిర్దేశం చేయడానికి సేవాఘడ్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. సేవాఘడ్‌కు వచ్చే భక్తులకు ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించేందుకు ట్రస్ట్ సభ్యులు, ఇతర విభాగాలతో సమన్వయం చేసుకోవాలని గిరిజన సంస్కృతిని చాటిచెప్పే ప్రదర్శన నిర్వహణకు చర్యలు తీసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంత బాబు, ఎబివిఎస్బి శ్రీనివాస్, ఎస్డీసి శిరీష, డిపిఎం ఆనంద్, జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిటిసి వీర్రాజు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్,

# ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలు పరిష్కరించండ

**సంస్థ ఎండీ సత్పాల్ భానూ దృష్టికి తీసుకెళ్లిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**



ప్రజాభూమిబ్యూరో, అనంతపురము/ ముంబై

ఎల్ఐసి ఏజెంట్లు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనిఅనంతపురము పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆ సంస్థ ఎండి సత్పాల్ భానూ దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం ముంబైలో ఎండిని ఎంపీ కలిసిన సందర్భంగా వారి సమస్యలను వివరించారు. ఎల్ఐసి ఏజెంట్లు, ఉద్యోగులసంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్నటువంటి చిత్తశుద్ధితో, భారత జాతీయ బీమా ఫీల్డ్ వర్కర్స్ సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ ఎఫ్ డబ్ల్యూ ఐ) జారీ చేసిన స్మారకపత్రాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బీమా చట్టం, 1938లోని సెక్షన్ 42(2) సవరణల ప్రకారం, ఎల్ఐసి ఏజెంట్లు, ప్రైవేట్ బీమా కంపెనీల పాలసీలను కూడా విక్రయించేందుకు అనుమతి ఇవ్వడం ప్రతిపాదితమైందన్నారు. ఈ మార్పులు అభివృద్ధికి దారి తీసినప్పటికీ, ఇవి ఎల్ఐసి స్థిరత్వం, దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఎల్ఐసి గత 68 సంవత్సరాలుగా ఏజెంట్ల నియామకాలు, శిక్షణ విధానాలను బలోపేతం చేస్తూ అభిమానం, నమ్మకాన్ని పెంపొందించుకుందన్నారు. ఎల్ఐసి సంస్థ ఈ సవరణల వల్ల ఏజెంట్లు,ఇతర సంస్థలకు మొగ్గు చూపే అవకాశాలు పెరుగుతాయని, తద్వారా ఎల్ఐసి మార్కెట్ వాటా తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ ప్రతిపాదిత సవరణలు పునరాలోచించాలని, ఎల్ఐసి ఏజెంట్ల, ఉద్యోగుల ప్రయోజనాలను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఎల్ఐసి కంపెనీ ఎండిని ఎంపీ కలిశారు.

# వేమన జయంతి వేడుకలను విజయవంతం చేద్దాం

**-రెడ్డి జేఏసీ నేతలు**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ఈ నెల 19న నిర్వహించే యోగి వేమన జయంతి వేడుకలను ఐక్యంగా విజయవంతం చేద్దామని రెడ్డి జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు రెడ్డి సోదర, సోదరీమణులు తరలి రావాలని కోరారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రెడ్డి జిల్లా అధ్యక్షులు సడ్లపల్లి వెంకటేష్ రెడ్డి, పరమేష్ రెడ్డి సుబ్బిరెడ్డి, సింగిరెడ్డిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సడ్లపల్లి శబరీష్ రెడ్డి, ఎంపిటిసి రామకృష్ణారెడ్డి, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మోతుకపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పూలకుంట నంజి రెడ్డి, బయపరెడ్డి రెడ్డి మాట్లాడారు. ఆదివారం ఉదయం పదిగంటలకు ఆర్ అండ్ బి బంగ్లా నుండి హిందూపురం వీధుల గుండా వేమారెడ్డి విగ్రహం వరకు ఊరేగింపుగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా నిర్వహిస్తున్న ఈ జయంతి వేడుకలకు పార్టీలకు హోదాలకు అతీతంగా ప్రతి ఒక్క రెడ్డి సోదర, సోదరీమణులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి రెడ్ల ఏకతను చాటాలని కోరారు.

# రోడ్డు భద్రత మెరుగుదలపై స్వచ్ఛంద సేవకులకు "ప్రత్యేక శిక్షణ"

**మాసోత్సవాలు-2025 నేపథ్యంలో కార్యక్రమం నిర్వహణ**



ప్రజాభూమి బ్యూరో అనంతపురము

రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా, రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు పలు విభాగాలకు చెందిన స్వచ్ఛంద సేవకులను గుర్తించి, వారికి స్థానిక ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కింద వివిధ విభాగాలకు చెందిన వ్యక్తులు పాల్గొన్నారు. ఏపీ ఎస్ ఆర్టీసీ నుండి సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్లు, ఆర్‌డీటీ, కార్డ్, తదితర స్వచ్ఛంద సంస్థల నుంచి స్వచ్ఛంద సేవకులు డ్రైవింగ్ పాఠశాలల ఇన్‌స్ట్రక్టర్లు, ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.ఈ శిక్షణలో వారికి పలు ప్రధాన అంశాలపై అవగాహన కల్పించారు. వీటిలో ముఖ్యంగా హిట్ అండ్ రన్ ప్రమాద బాధితులకు పరిహారం అందించే పథకం- 2022, గుర్తులు, తృతీయ పార్టీ ఇన్సూరెన్స్ ప్రాధాన్యత, ప్రమాదాలకు కారణాలు, మంచి డ్రైవింగ్ అలవాట్లు, రక్షణాత్మక డ్రైవింగ్ పద్ధతులుతదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణతో రోడ్డు భద్రత వాలంటీర్లకు అవగాహన కలిగించి, తద్వారా విస్తృత స్థాయిలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, ప్రమాదాలను తగ్గించేందుకు, సమాజంలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంపొందించేందుకు మేము సంకల్పబద్ధంగా కృషి చేస్తున్నామనిఉప రవాణా కమిషనర్ వీర్రాజు తెలిపారు. రోడ్డు భద్రతా వాలంటీర్లకు ఉప రవాణా కమిషనర్ తో పాటు, ఆర్ టి ఓ సురేష్ నాయుడు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, మనోహర్ రెడ్డి, ప్రసాద్ శిక్షణ ఇచ్చారు.

# ఇద్దరు చోరులు అరెస్ట్

**-చోరీ సొత్తు స్వాధీనం**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

జల్సాల కోసం చోరీలు చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి వారి నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు హిందూపురం రూరల్ అప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు తెలిపారు. సీఐ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం రూరల్ మండల పరిధిలో జరుగుతున్న చోరీ సంఘటనపై జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా హిందూపురం రూరల్ మండల పరిధిలోని ఇస్లాపురం కు చెందిన సయ్యద్ సమీర్ (22), హిందూపురం పట్టణంలోని ఆబాద్ పేటకు చెందిన అంకిత్ (24) లను అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిద్దరితోపాటు మహమ్మద్, ఆసీఫ్ లు జల్సాల కోసం డబ్బులు లేకపోవడంతో ఇళ్లు, వాణిజ్య దుకాణాల్లో చోరీలు చేసి వచ్చిన దాంట్లో వాటాలు వేసుకునే వారన్నారు. ఇందులో భాగంగా ఈనెల 14వ తేదిన హిందూపురం రూరల్ మండల పరిధిలోని గోళ్లాపురం వద్ద ఓ కిరాణా దుకాణంలో రాడ్లతో షట్టర్లు తెరచి 41 బియ్యం బస్తాలు, 10 కిలోల జీడిపప్పు, రెండు ఎలక్ట్రానిక్ త్రాసులు దొంగలించికెళ్లారన్నారు. అప్పట్లో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా గురువారం సాయంత్రం చోరీ చేసిన బియ్యం బస్తాలు, జీడిపప్పు, ఎలక్ట్రానిక్ త్రాసులను బయట విక్రయించేందుకు వాహనంలో తరలిస్తుండగా వచ్చిన సమాచారంతో ఆకస్మిక దాడులు నిర్వహించి నిందితులు సయ్యద్ సమీర్, అంకిత్ లను అరెస్టు చేసి వారి నుండి చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో తనతోపాటు ఎస్సై ముని ప్రతాప్, కానిస్టేబుళ్లు తిప్పేస్వామి, రవి తదితరులు పాల్గొన్నట్లు సీఐ ఆంజనేయులు వివరించారు.

# న్యాయస్థానాల మార్పు

**-సర్వమత ప్రార్థనలో పాల్గొన్న న్యాయమూర్తులు**



ప్రజాభూమి, హిందూపురంటౌన్

హిందూపురం పట్టణంలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, ప్రత్యేక మెజిస్ట్రేట్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయస్థానాల భవన సముదాయాలు మార్పు జరిగాయి. ప్రస్తుతం ఉన్న ఆయా న్యాయస్థానాల భవన సముదాయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో హైకోర్టు ఆదేశాల మేరకు పశుసంవర్ధక వైద్యశాల భవన సముదాయంలోని 2,3వ అంతస్తుల్లోకి మార్పు చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ నేతృత్వంలో ఆయా కోర్టు సముదాయాల్లో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. సాంప్రదాయ రీతిలో పూజారి కార్యక్రమాలు నిర్వహించగా ముస్లిం మత పెద్ద దువా చదివారు. అలాగే క్రైస్తవ మత పెద్దలు ఆయా న్యాయస్థాన సముదాయాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్, ప్రిన్సిపల్ జూనియర్ సివి జడ్జి రాజ్యలక్ష్మి, జూనియర్ సివిల్ జడ్జి లలిత లక్ష్మి సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ఆదరణ జిల్లా జడ్జి కంపల్లె శైలజ మాట్లాడుతూ, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానాలు రెండవ అంతస్తులో, ప్రత్యేక న్యాయమూర్తి, రెండవ తరగతి న్యాయస్థానాలు మూడవ అంతస్తులు కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా కోర్టుల్లో కేసులు ఉన్న కక్షిదారులు ఈనెల 20వ తేదీ నుండి నూతన సముదాయాల్లో హాజరు కావాల్సి ఉంటుందని సూచించారు. అనంతరం బార్ అసోసియేషన్ లో న్యాయమూర్తులు కేక్ కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీపీలు ఇందాద్, నగేష్, ఏజీపీ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వన్నెరప్ప, ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ సిద్దు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, సీనియర్ న్యాయవాదులు రామచంద్రారెడ్డి, సుదర్శన్, నాగరాజు రెడ్డి, నాగేంద్ర, సత్యనారాయణ, మురళి, ఉదయ్ సింహారెడ్డి, పీవీ శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్లా, రకీబ్, రవిచంద్రలతో పాటు ఆయాకోర్టుల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవరను ప్రశాంతంగా జరుపుకోండి



ప్రజాభూమి, రాప్తాడు

ఈనెల 21వ తేదీన మరోరు గ్రామంలో ఘనంగా జరిగే గ్రామ దేవరను ప్రశాంత వాతావరణంలో గ్రామస్తులు జరుపుకోవాలని శ్రీ హర్ష మన ఊరు గ్రామ ప్రజలకు సూచించారు . ఈ సందర్భంగా శుక్రవారం గ్రామ పెద్దలు గ్రామ ప్రజలను గ్రామ ప్రజా ప్రతినిధులను సమావేశం ఏర్పాటు చేసి ఊరుదేవరలో ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా గ్రామ పెద్దలు గ్రామస్తులు ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎవరైనా గొడవలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలి

**- సకాలంలో ఏర్పాట్లన్నీ పకడ్బందీగా పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.**

ప్రజాభూమి, అనంతపురము



జనవరి 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు సకాలంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వేడుకలను మినిట్ టూ మినిట్ నిర్వహించేలా చూడాలని, ఎలాంటి లోటుపాట్లు ఎదురు కాకుండా చూసుకోవాలన్నారు. జిల్లా అధికారులు అంతా ఒక కుటుంబంలా వేడుకలను నిర్వహించాలన్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా అనంతరత్న, అనంతశ్రీ, అనంత భూషణ్, అనంత విభూషణ్ లాంటి అవార్డులను కొత్తగా అందించేలా చూడాలని, ఇందుకోసం అసిస్టెంట్ కలెక్టర్ ని నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. అలాగే క్యాడర్ వారిగా అవార్డుల కోసం అధికారులను ఎంపిక చేయాలని, ఇందుకు డిఆర్ఓని ఇంచార్జ్ అధికారిగా నియమించామన్నారు. ఈ వేడుకల కోసం ఇన్విటేషన్ కమిటీని ఏర్పాటు చేసి డిప్యూటీ కలెక్టర్ ని ఇంచార్జిగా నియమించాలన్నారు. పెరేడ్ గ్రౌండ్లో జడ్జీలు, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, ప్రజల కోసం ప్రత్యేకంగా గ్యాలరీలను ఏర్పాటు చేయాలన్నారు. వేడుకల కోసం పెరేడ్ గ్రౌండ్ ని బాగా తయారు చేయాలని, పార్కింగ్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అవార్డులు అందించే వారి కోసం సర్టిఫికెట్ ఫైనలైజ్ చేయాలన్నారు. వేడుకల్లో పాల్గొన్న వారికి తాగునీటి సరఫరా చేయాలని, స్నాక్స్ అందించాలని, శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గణతంత్ర వేడుకలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంత బాబు, ఎబివిఎస్బి శ్రీనివాస్, ఎస్డీసి శిరీష, డిపిఎం ఆనంద్, జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిటిసి వీర్రాజు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఫిషరీష్ డిడి శ్రీనివాసనాయక్, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, డీఈవో ప్రసాద్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 19న మూర్ఛవ్యాధి చికిత్సా శిబిరం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యం లో ఈ నెల19వ తేదీ ఆదివారం ఉచిత మూర్ఛ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు జెవివి ప్రతినిధులు రామకృష్ణ, డాక్టర్ ఈటి రామ్మూర్తి తెలిపారు. పట్టణంలోని ఆర్పీజీటీ రోడ్డులో ఉన్న అల్ హిలాల్ పాఠశాల ఆవరణలో ఉదయం 10 గంటలకు వైద్య శిబిరం జరుగుతుందన్నారు. వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మా తల్లి ఆశీస్సులతోనే గర్భవతులకు అన్నదానం.

**వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్.**

**52 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు.**



ప్రజాభూమి, లేపాక్షి

మా తల్లి రమామణి ఆశీస్సులతోనే గర్భవతులకు అన్నదానం చేసే భాగ్యం తనకు కలగిందని లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వెంకట చిరంజీవి 52 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు పలు సూచనలు ,సలహాలను అందించారు. గర్భవతులు మానసిక, శారీరక ఒత్తిళ్లకు దూరంగా ఉండాలన్నారు. తల్లి బిడ్డలు సంక్షేమం కోసం పౌష్టికాహారాన్ని క్రమం తప్పక తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే వ్యాక్సిన్లతోపాటు, ప్రసవాన్ని కూడా చేయించుకోవాలని సూచించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం చైర్మన్ రమానందన్ మాట్లాడుతూ, రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తున్నా మన్నారు . ఆలయ చైర్మన్ గా లేపాక్షి ఆలయానికి వచ్చే పర్యాటకుల సంఖ్యను రికార్డు స్థాయిలో పెంచేందుకు తన వంతు కృషి చేశానన్నారు. అదేవిధంగా తన జీవితకాలం లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ సుబ్రహ్మణ్యం, సిహెచ్ఓ సీతా మహాలక్ష్మి, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి,వైద్య ,ఆరోగ్య సిబ్బంది ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పంచమ జ్యోతుల మహోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని చౌడేశ్వరి కాలనీలో శుక్రవారం పంచమ జ్యోతుల మహోత్సవం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా వేదమంత్రాలతో చౌడేశ్వరి దేవి మూలవిరాట్ అమ్మవారికి అభిషేకాలు,అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశేష భక్తులనడుమ ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయం నుండి ప్రధాన వీధుల గుండా పంచమ జ్యోతుల మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఎంతో ఆనందోత్సవాల నడుమ జరిగిన పంచమ జ్యోతుల మహోత్సవంలో భక్తాదులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాజు, స్థానిక కౌన్సిలర్ రామచంద్ర, గ్రామ పెద్దలు వేణుగోపాల్, భాను ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradeshand Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677